నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
## కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
ఆదివారం 21 ఏప్రిల్ 2024 11 పేజీలు



## పార్లమెంట్ సభ్యత్వం
# బండి సంజయ్‌కు పునరావాస కేంద్రమా..?

- కరీంనగర్ లోకసభ బిఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్
- నామినేషన్ దాఖలు చేసిన వినోద్ కుమార్

సూర్య కరీంనగర్ ప్రతినిధి



2లో



## వినోద్ కుమార్‌కు
# ఓటు అడిగే నైతిక హక్కు లేదు

సూర్య, వేములవాడ

- ఇచ్చిన ప్రతి హామీని పక్కాగా అమలు చేస్తాం
- ఉత్తర భారత దేశంలో మోడీ గ్రాఫ్ పడిపోతుంది
- బీజేపీ మరోసారి వస్తే అంబేద్కర్ రాజ్యాంగం బదులు నియంతృత్వం వస్తుంది
- వేములవాడలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్

2లో

# వక్స్ బోర్డు తీసేయాలి

- ఇస్లాం దేశాలు ఒకరిని మించి ఒకరు హిందు దేవాలయాలు కడుతున్నారు
- నిజామాబాద్ ఎంపి అభ్యర్థి ధర్మపురి అరవింద్ వివాదాస్పద వ్యాఖ్యలు

సూర్య జగిత్యాల

నిజామాబాద్ బిజెపి ఎంపి అభ్యర్థి ధర్మపురి అరవింద్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. జగిత్యాలలో శనివారం ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడుతూ వక్స్ బోర్డు తీసేయాలని డిమాండ్ చేశారు. ఇస్లాం (మిగతా 2లో)





# ఆరు గ్యారంటీల అమలు పెద్ద బోగస్

బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్

❖ మోసాలు చేయడంలో కేసీఆర్ మించిన కాంగ్రెస్ నేతలు
❖ కాంగ్రెస్‌ను చూస్తే జాలేస్తోంది ❖ ఆ పార్టీకి అభ్యర్థులే కరువయ్యారు

సూర్య కరీంనగర్ ప్రతినిధి

ఆరు గ్యారంటీల అమలు పెద్ద బోగస్ మోసాలు చేయడంలో కాంగ్రెస్ నేతలు కేసీఆర్‌ను మించి పోయారని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ అన్నారు. కరీంనగర్‌లోని ఎంపీ కార్యాలయంలో బండి సంజయ్ సమక్షంలో చొప్పదండి నియోజకవర్గంలోని వెలిచాలకు చెందిన కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నాయకులు పెద్ద (మిగతా 2లో)



# కొండగట్టు అంజన్నకు ముడుపు కట్టిన కొప్పుల ఈశ్వర్

సూర్య మల్యాల

ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని శనివారం పెద్దపల్లి పార్లమెంటు ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ దర్శించుకుని పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపొందాలని అంజన్న ఆంజనేయ స్వామి వారికి ముడుపు కట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ అభ్యర్థిగా బోయినిపల్లి వినోద్ కుమార్ నామినేషన్

సూర్య కరీంనగర్ ప్రతినిధి

కరీంనగర్ పార్లమెంటు బిఆర్ఎస్ అభ్యర్థి బోయినిపల్లి వినోద్‌కుమార్ శనివారం నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి అందజే శారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో బి.ఆర్.ఎస్ ఎమ్మెల్యేలు, నేతలతో కలిసి నామినేషన్ పత్రాలను అందజేశారు. ఇందులో కరీంనగర్, హుజురాబాద్ ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, పాడి కౌశిక్ రెడ్డి, మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, ఎండీ జమీలొద్దీన్ పాల్గొన్నారు.



# పార్లమెంటు సభ్యత్వం బండి సంజయ్‌కు పునారావాస కేంద్రమా..?

**- కరీంనగర్ లోకసభ బిఆర్ ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ - నామినేషన్ దాఖలు చేసిన వినోద్ కుమార్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

తెలంగాణ తెచ్చిన బిఆర్ఎస్ పార్టీ ఢిల్లీలో ఉండాల్సిన అవసరం కచ్చితంగా ఉందని కరీంనగర్ లోకసభ బిఆర్ ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. శనివారం కరీంనగర్ పార్లమెంటుస్థానానికి బీఆర్ఎస్ అభ్యర్థి బోయిన్‌పల్లి వినోద్ కుమార్ శనివారం నామినేషన్ దాఖలు చేశారు. తన నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి అందజేశారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ బండి సంజయ్ పార్లమెంటు లో నవోదయ విద్యాలయం గురించి ఎందుకు మాట్లాడలేదని అన్నారు..తెలంగాణపై ప్రేమ ఉన్న పార్టీ బీఅర్ఎస్ ఒక్కటే అని వెల్లడించారు...విభజన చట్టంలోని హామీలను ఒక్కటి కూడా నెరవేర్చలేదని ఆవేదన వ్యక్తం చేశారు ..తెలంగాణ ప్రజల కొసం బీఅర్ఎస్ పార్టీ రానున్నపార్లమెంటు ఎన్నికల్లో గెలవాలని ఆశభావం వ్యక్తం చేసినారు.. తను గత ప్రభుత్వంలోఎంపిగా ఉంటే నవోదయ విద్యాలయాలు తీసుకువచ్చే వాడినని వెల్లడించారు. కరీంనగర్ అభివృద్ధికి వెయ్యి కోట్లు తీసుకువచ్చానని గుర్తు చేశారు. తెలంగాణా కోసం ఆరాటపడే పార్టీ బిఆర్ఎస్ఒక్కటే అని అన్నారు. పార్లమెంటు సభ్యత్వం బండి సంజయ్ కి పునారావాస కేంద్రమా..?బండి సంజయ్ ఎమ్మెల్యే ఎన్నికల్లో ఓడిపోయినాఎంపీగా పోటి చేయడానికి..?అని అన్నారు..కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధి ఆగిపొయిందని అన్నారు.కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ అధికారం లోకి వచ్చిన నాలుగు నెలలలోనే కాంగ్రెస్ పాలన పై విరక్తి వచ్చిందని అన్నారు...తెలంగాణకు బిఆర్ఎస్ పార్టీయే శ్రీరామరక్ష అని అన్నారు..తెలంగాణ రాష్ట్ర ప్రయోజనలు కాపాడేది బిఆర్ ఎస్ పార్టీ ఒక్కటే అని వెల్లడించారు..బిఆర్ఎస్ పార్టీకి ప్రజాధారణ తగ్గలేదని అన్నారు .వినోద్ కుమార్ తోనే గతంలో కరీంనగర్ అభివృద్ధి జరిగిందని వెల్లడించారు. ఈ కార్యక్రమం లో కరీంనగర్, హుజురాబాద్ ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, పాడి కౌశిక్ రెడ్డి, మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, ఎండీ జమీలొద్దీన్ పాల్గొన్నారు..

# ఆరు గ్యారంటీల అమలు పెద్ద బోగస్

**(మొదటి పేజి తరువాయి)**

ఎత్తున బీజేపీలో చేరారు. వారందరికీ కాషాయ కండువా కప్పి బీజేపీలోకి ఆహ్వానించిన బండి సంజయ్... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీతాలు, అప్పులు చెల్లించడానికే నెలనెలా రూ.11 వేల కోట్లను సమకూర్చలేక అపసోపాలు పడుతున్న ప్రభుత్వం వద్ద రూ.30 వేల కోట్ల రుణమాఫీ ఎట్లా చేస్తుందో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. మోసాలు చేయడంలో కాంగ్రెస్ నేతలు కేసీఆర్ ను మించి పోయారన్నారని అన్నారు. మొన్నటి ఎన్నికల్లో అధికారంలోకి వస్తే వంద రోజుల్లో కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీలను నమ్మి గెలిపిస్తే.. అధికారంలోకి వచ్చాక నమ్మక ద్రోహం చేసింది. ఇయాళ కరీంనగర్ జిల్లాలో ఎప్పుడు వర్షం పడతదో తెల్వని పరిస్థితి. ఇతర జిల్లాల్లో వానలు పడి వడ్లు తడిసిపోతున్నయని అన్నారు. ఎమ్మెల్యేగా ఓడిపోయిన బండి సంజయ్ ఎంపీగా పోటీ చేయడానికి కరీంనగర్ పునరావాస కేంద్రమా? అంటూ వినోద్, గంగుల కమలాకర్ చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ....ఆ మాట అనడానికి సిగ్గుండాలే.. ఎంపీగా బిడ్డ ఓడిపోతే ఎమ్మెల్సీ సీటు ఇచ్చారు. వినోద్ కుమార్ లక్ష ఓట్లతో ఓడిపోతే ప్రణాళిక సంఘం ఛైర్మన్ ఇచ్చారు.. ఎమ్మెల్యేగా ఓడిపోయిన కొప్పుల ఈశ్వర్ కు ఎంపీ సీటిచ్చారు.. మరి వాటినేం అంటారు? నేను లోకల్. వినోద్ నాన్ లోకల్.. సిట్టింగ్ ఎంపీని. మరి ఎవరికి పునరావాస కేంద్రమో ప్రజలు ఆలోచించాలి. ఇవన్నీ గమనించే ప్రజలు గత ఎన్నికల్లో బీఆర్ఎస్ చెంప చెళ్లు మన్పించినా వాళ్లకు సిగ్గు రాలేదు అని అన్నారు. కాంగ్రెస్ పరిస్థితి చూస్తే జాలేస్తోంది. నామినేషన్లు ప్రారంభమైన తరువాత కూడా ఇప్పటి వరకు కాంగ్రెస్ పార్టీకి అభ్యర్థులే దొరకడం లేదు.. దేశంలో కాంగ్రెస్ కూటమికి కెప్టెన్(ప్రధాని) లేకుండానే బరిలో దిగుతోంది. ఇక్కడ టీం సభ్యులే కరువయ్యారు. ఇగ కరీంనగర్ లో బీఆర్ఎస్ అభ్యర్థి గెలిచే అవకాశాలే లేవు... ఆ పార్టీకి డిపాజిట్లు కూడా రావు. పొరపాటున కరీంనగర్ లో గెలిస్తే బీఆర్ఎస్ తెలంగాణలో ఎక్కువ సీట్లు గెలుచుకుంటుంది.. అందుకే దేశంలో జరిగే ఇండియన్ పొలిటికల్ లీగ్(ఐపీఎల్) పోటీల్లో 400 సీట్లతో మోదీ ఐపీఎల్ కప్ ను కైవసం చేసుకొని హ్యాట్రిక్ సాధించబోతున్నారు అని అన్నారు.

# వినోద్ కుమార్ కు ఓటు అడిగే నైతిక హక్కు లేదు

**- ఇచ్చిన ప్రతి హామీని పక్కాగా అమలు చేస్తాం - ఉత్తర భారత దేశంలో మోడీ గ్రాఫ్ పడిపోతుంది**

**- బీజేపీ మరోసారి వస్తే అంబేద్కర్ రాజ్యాంగం బదులు నియంతృత్వం వస్తుంది**

**- వేములవాడలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్**

**సూర్య, వేములవాడ**

రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణంలోని రాజశ్రీ ఫంక్షన్ హాల్లో శనివారం ఎంపీ ఎన్నికల సన్నాహక కార్యక్రమం/ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ మండలాల్లో, గ్రామాల్లో ఎలాంటి వైఖరి ఉండాలి? ఎలా పై చేయి సాధించాలనేది అందరూ ఆలోచించి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని పిలుపునిచ్చారు. వేములవాడ నియోజకవర్గంలో 283 బూత్ లు ఉన్నాయి.160 బూత్ లలో మెజారిటీ వచ్చింది 80 బూత్ లలో మెజారిటీ రాలేదు. ఆది శ్రీనివాస్ ఎమ్మెల్యే గా 15 వేల మెజారిటీ తో గెలిచారు. ఈ ఎన్నికల్లో మొత్తం 283 బూత్ లలో మెజారిటీ రావాలని,అందరూ సమన్వయంతో కలిసి కష్టపడి పని చేయాలని సూచించారు. బూత్ లలో మెజారిటీ తెచ్చిన వారికి నామినేటెడ్ పదవి,మీకు కావాల్సిన అభివృద్ధి పనులకు మీ పనితీరే కొలమానం.మీ పని తీరు బట్టే మీకు పదవులు వస్తాయన్నారు. ఏ ఊర్ల లో ఉన్న వారు ఆ ఊర్లలో ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను క్షేత్రస్థాయిలో గడపగడపకూ వివరించాలని మంత్రి వెల్లడించారు. అనంతరం ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరి కృషితోనే అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచానని,ధనవంతులు, పెట్టుబడిదారులు డబ్బుల వర్షం కురిపించినా, లొంగిపోకుండా, వెనకడుగు వేయకుండా నా గెలుపుకు కృషి చేయడంలో పార్టీ సభ్యులందరి కృషి మరవలేనిదని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికలే స్ఫూర్తిగా తీసుకుని మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో మన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో 6 గ్యారెంటీల అమలు జరుగుతుందని, ఎన్నికల ప్రచారంలో ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రచారం కొనసాగించాలని సూచించారు. రైతులకు రూ.2 లక్షల రైతు రుణమాఫీ ఆగస్టులో చేస్తున్న విషయాన్ని ప్రజలకు వివరించాలని,వేములవాడ నియోజకవర్గ రైతుల సాగునీటి కష్టాలు త్వరలోనే తీరనున్నాయని, మరికొద్ది రోజుల్లో ఎల్లంపల్లి పనులు ప్రారంభం కాబోతున్నాయన్నారు. వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధిలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఇప్పటికే వి.టి.ఏ.డి.ఏ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని,పెండింగ్ లో ఉన్న రూ.20 కోట్ల నిధులను మంజూరు చేయించడం జరిగిందన్నారు. మిడ్ మానేరు ముంపు గ్రామాల సమస్యల పరిష్కారానికి మంత్రి పొన్నం, తాను కలిసి ఇప్పటికే సీఎంతో చర్చించడం జరిగిందని, పెండింగ్ సమస్యల పరిష్కారంతో పాటు యువతకు ఉపాధి, ఉపాధి కల్పించే అంశాలపై చర్చించడం జరిగిందని, త్వరలోనే సమస్యలన్నీ పరిష్కారం అవుతాయన్నారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ కనుమరుగవుతుందని,ఇప్పటికే ఎమ్మెల్యేలు,ఎంపీలు కాంగ్రెస్ పార్టీలోకి వస్తున్నారని అన్నారు.బతుకమ్మ పండుగ తెలంగాణ ప్రజలకు ఎప్పటి నుండో తెలుసు.. కవితనే బతుకమ్మను పుట్టించినట్లు ప్రచారం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో వేములవాడ నియోజకవర్గం కీలక పాత్ర పోషించాలని, భారీ మెజారిటీ అందించి,అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కరీంనగర్ ఎంపీ టికెట్ ఆశిస్తున్న అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు, హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్, మాజీ ఎమ్మెల్యేలు కోడూరి సత్యనారాయణ, అరెపల్లి మోహన్,వేములవాడ మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, తదితర వేములవాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.



# వక్ఫ్ బోర్డు తీసేయాలి

**(మొదటి పేజి తరువాయి)**

ఇస్లాం దేశాలు ఒకరిని మించి ఒకరు హిందు దేవాలయాలు కడుతున్నారు నిజామాబాద్ ఎంపి అభ్యర్థి ధర్మపురి అరవింద్ వివాదాస్పద వ్యాఖ్యలు దేశాలు ఒకరిని మించి ఒకరు హిందు దేవాల యాలు కడుతున్నారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ దేశాన్ని విభజన చేసిందని, కాంగ్రెస్ నాయకులు పిచ్చి పిచ్చి మాటలు మాట్లతు న్నారని విమర్శించారు. 370 తీసేస్తం, త్రిబుల్ తలక్ తెస్తాం అంటున్నారు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిఎఎ ను ఎందుకు విమర్శిస్తున్నారు. పాపులేషన్ తగ్గించే ప్రయత్నం చేయలేదన్నారు. దేశంలో ఒకే చట్టం ఉండాలి దాన్ని ఎందుకు ఇంప్లిమెంట్ చేయలేదు. రాజ్యాంగ లో సెక్యులర్ పదం ఎందుకు పెట్టారు. మథుర లో శ్రీకృష్ణుని జన్మస్థలం లో దర్గా ఎందుకు కట్టారు. 70 సంవత్సరాలు ఏం చేశారు? ఆరు గ్యారంటీ లు ఏమైనవి. మహిళలను మోసం చేస్తున్నారు. అబుదాబి కింగ్ రాముని గుడి కట్టాడు. మనమందరం జై శ్రీ రామ్ అంటున్నాము కానీ ఇస్లాం రాజు జయశ్రీరాం అంటున్నాడు. ఇతర దేశాల్లో కూడా బిజెపి క్రేజ్ ఉందన్నారు. కాంగ్రెస్ లో నుండి ముఖ్య నాయకులు అందరూ వెళ్లిపోతున్నారు. అందరు బీజేపీ లోకి వస్తున్నారు ఆఖరికి రేవంత్ రెడ్డి కూడా వస్తాడు అన్నారు. రేవంత్ రెడ్డి కి లోపల హిందుత్వం ఉంది కానీ ఏం చేయలేక పోతున్నాడు అన్నారు. కాంగ్రెస్ వాళ్ళకి ఎజెండా నే లేదు.ప్రజలకు ఏం చేస్తామో, ఏమి హామీ ఇస్తారో చెప్పట్లేదు, ప్రజలను మాత్రం ఓట్లు అడుగుతున్నారు. సీబీఐ నీ రాష్ట్రంలో ఎందుకు అలో చేయట్లేదు చెప్పాలని డిమాండ్ చేశారు. ఆయుష్మన్ భారత్ రాజీవ్ గాంధీ బొమ్మ లేదని అలో చేయట్లేదన్నారు. నిజామాబాద్ లో ప్రజలు జగిత్యాల జీవన్ రెడ్డి పోటీ చేస్తున్నారని అనుకోవట్లేదు అందరూ ఆర్మూర్ జీవన్ రెడ్డి పోటీ చేస్తున్నారు అని అనుకుంటున్నారని ఎద్దేవ చేశారు. తాను అడిగిన ప్రశ్నలకు కాంగ్రెస్ వాళ్లు సమాధానం చెప్పాలన్నారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బోగ శ్రావణి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

## బ్రిడ్జి ఏర్పాటు చేయాలని మంత్రి పొన్నంకు వినతి

**సూర్య గన్నేరువరం**



గన్నేరువరం నుండి కరీంనగర్ కు మానేరు నదిపై బ్రిడ్జి ఏర్పాటు చేయాలని బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు బ్రిడ్జి జేఏసీ అధ్యక్షుడు సంపతి ఉదయ్ కుమార్, కార్యదర్శి పుల్లెల రాములు శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రిడ్జి లేని కారణంగా సమయానికి 80 గ్రామాల ప్రజలకు విద్య వైద్యం అందని పరిస్థితి ఏర్పడినన్నారు. బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే బెజ్జంకి, ఇల్లంతకుంట, గన్నేరువరం మండలాలకు చెందిన 80 గ్రామాల ప్రజలకు కరీంనగర్ దగ్గర అవుతుందన్నారు. మూడు మండలాల ప్రజల సౌకర్యార్థం కొరకు బ్రిడ్జి ఏర్పాటు చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ను కోరారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించి ఎలక్షన్ కోడు ముగియగానే బ్రిడ్జి జేఏసీ నాయకులతో కలిసి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి బ్రిడ్జి నిర్మాణం కొరకు కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు.

## కుటుంబం పోషించుకునే వ్యాపారం పోట్టలు కొట్టొద్దు

**సూర్య శంకరపట్నం**



కుటుంబ పోషించుకునే వ్యాపారం కరువవుతుంది. మా పొట్టలు కొట్టొద్దు కుటుంబ పోషణ కోసమే రోడ్డుపై కూరగాయలు అమ్ముకొని మా కుటుంబాలను పోషించుకుంటున్నామని కేశవపట్నం గ్రామానికి చెందిన జాతీయ రహదారిపై కూరగాయల విక్రయిస్తున్న మహిళలు తమ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల తో బాధిత మహిళలు మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండలం కేంద్రంలోని కేశవపట్నం లో గత కొన్ని ఏళ్ల నుండి, జాతీయ రహదారి పైన గత కొన్ని ఏళ్ల పై ఇతర దుకాణాల ముందు చిన్నగా కూరగాయల దుకాణాలు పెట్టుకొని మా కుటుంబాలను పోషించుకుంటు న్నామని ఇటీవల కేశవపట్నం గ్రామ పంచాయతీ అధికారులు మండల స్థాయి అధికారులు రోడ్డుపై విక్రయాలను కొనసాగించవద్దంటూ నోటీసులు జారీ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల చర్యలతో తమ కుటుంబాలు రోడ్డున పడ ప్రమాదం ఉందని తమకు ఎలాంటి చీర చర ఆస్తులు లేవని దినము కూరగాయలు విక్రయిస్తేనే తమకు జీవనోపాధి పొందడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి తమకు తగిన న్యాయం చేయాలని బాధ్యత మహిళలు కోరుతున్నారు.



సూర్య
దినపత్రిక
www.suryaa.com

# జగిత్యాల

ఆదివారం 21 ఏప్రిల్ 2024




# సీనియర్ సిటీజేన్స్ ఆధ్వర్యంలో ఓటింగ్ అవగాహన

**సూర్య జగిత్యాల**



జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా సూచనల మేరకు జిల్లా కేంద్రంలోని తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ కార్యాలయం కౌన్సెలింగ్ కేంద్రంలో సీనియర్ సిటీజేన్లకు, మహిళా ,విద్యార్థి సంఘాల ప్రతినిధులకు శని వారం ఓటింగ్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంపునకు కృషి చేసిన సీనియర్ సిటీజేన్స్ ప్రతినిధులను సన్మానించారు. 85 ఏళ్ళు నిండి నప్పటికీ ఓటింగ్ కేంద్రానికే వెళ్లి ఓటేస్తానన్న నారాయణ అనే సీనియర్ జన్మ దిన వేడుక నిర్వహించారు.ఈ సందర్భంగా సీని యర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యంగా 85 ఏళ్ళు నిండిన వయోధికులకు ,40 శాతం పై బడిన అంగవైకల్యం ఉన్న వారికి ఇంటి నుంచే ఓటింగ్ సౌకర్యం ఉందని, ఫారం 12 డి ద్వారా దరఖాస్తు చేసుకొని 100 శాతం సద్విని యోగం చేసుకోవాలని సూచించారు..గత అసెం బ్లీ ఎన్నికల్లో జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష ఇంటి నుంచే ఓటు కార్యక్రమంను తగు సౌక ర్యాలు కల్పించి, పకడ్బందీగా అమలు చేసిన విషయాన్ని వివరించారు.100 శాతం ఓటింగ్ చేయాలని ఎలాంటి ప్రలోభాలు లేకుండా భయం లేకుండా భేద భావం లేకుండా ఓటు వేయాల ని, ఓటు అనేది ఓటర్ వజ్రాయుధమని,ఓటు విలువను గుర్తించుకొని ప్రతి ఒక్కరు ఓటు వేసేట్లు తమ ప్రాంతాల్లో అవగాహన కల్పిం చాలని సీనియర్ సిటీజేన్స్ డివిజన్ల,మండల, గ్రామాల ప్రతినిధులకు,మహిళా,విద్యార్థి సంఘాల ప్రతినిధులకు సూచనలు చేశారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచడానికి కృషి చేసిన సీనియర్ సిటీజేన్లను,మహిళా సంఘాల ప్రతినిధులను హరి ఆశోక్ కుమార్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్ ,కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,కోశాధికారి వెలుముల ప్రకాష్ రావు,ఉపాధ్యక్షులు బొల్లం విజయ్, ఎం.డి.యాకూబ్,కౌన్సెలింగ్ అధికారులు పి.హన్మంత్ రెడ్డి , పబ్బా శివానందం, ఆర్గ నైజింగ్ కార్యదర్శులు పి.ఆశోక్ రావు, కె.సత్యనారాయణ, విట్టల్,కిషన్ రావు,మహిళా కార్యదర్శి బి.కరుణ.,మహిళా సంఘాల ప్రతినిధులు గంగం జలజ,సింగం పద్మ,మొగులోజి విజయ,గోపులపూర్ విజయ, ఉమ్మడి జిల్లా విద్యార్థి జేఏసీ అధ్యక్షుడు ధోనూరి భూమా చారి,తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

**సూర్య కోరుట్ల**



టిడిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 74 వ జన్మదిన వేడుకలు కోరుట్ల పట్టణంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవ స్థానంలో నియోజకవర్గ ఇన్చార్జ్ మానుక ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు.అనంతరం మానుక ప్రవీణ్ మాట్లా డుతూ చంద్రబాబు నాయుడు వంద సంవత్సరములు ఆయురారోగ్యాలతో ఉండాలని మళ్ళీ ఏపీ ముఖ్యమంత్రిగా పదవి చేపట్టాలని ఆ ఆంజనేయ స్వామి ఆశీస్సులతో చేపడతారని ప్రవీణ్ అన్నారు. అలాగే తెలుగు రాష్ట్రాలలో ఎన్నో ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఉన్నారని, జన్మభూమి కార్యక్రమం, మహిళలకు 50% రిజర్వేషన్, బడుగు బలహీన వర్గాల రిజర్వేషన్స్ ,సైబర్ టవర్స్ హైటెక్ సిటీ, శిల్పారామం ,నక్లెస్ రోడ్, ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ చేపట్టి హైదరాబాదును ప్రపంచంలోనే మూడో స్థానంలో పెట్టిన ఘనత మన బాబు అని తెలిపారు. అలాగే ఐటీ రంగంలో హైదరాబాదుని ప్రత్యేక ప్రణాళిక రూపొందించి ఎన్నో ఐటి కంపెనీస్ హైదరాబాద్కి వచ్చి ఎంతోమందికి ఐటి ఉద్యోగాలు తెప్పించిన ఘనత మన బాబు బాబునని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజ గణేష్, మహదేవ్, అంజయ్య, షేక్ నజీర్, గంగుల్, మోహిత్ మోహన్, తెలుగు మహిళ నాయకులు చెలివేరి మల్లేశ్వరి, జ్యోతి ,శాంత ,దివ్య ,పద్మ, విజయ ,సరిత తదితరులు పాల్గొన్నారు.

## వీర హనుమాన్ విజయ యాత్ర సక్సెస్ చేయాలి

**సూర్య జగిత్యాల**



వీర హనుమాన్ విజయ యాత్రలో పాల్గొని విజ యవంతం చేయాలని జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి ని కోరారు.యాత్రలో పాల్గొనాలని సంబంధిం చిన కరపత్రాన్ని శని వారం స్థానిక విశ్వహిందూ పరిషత్ నాయకులు ఆడువాల జ్యోతి కి అందచేశారు.ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు బోయిని పద్మాకర్, జిల్లా సహ కార్యదర్శి గాజోజు సంతోష్ , జగిత్యాల పట్టణ అధ్యక్షులు జిట్టవేణి అరుణ్ కుమార్, మాజీ కౌన్సిలర్ అనిత పాల్గొన్నారు.

## ఎండ తీవ్రతకు పారిశుధ్య కార్మికులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి

**సూర్య కోరుట్ల టౌన్**



మండుతున్న ఎండల దృష్ట్యా మున్సిపల్ పారిశు ధ్య కార్మికులు తగు జాగ్రత్తలు తీసుకో వాలని మున్సిపల్ కమీషనర్ బట్టు తిరుపతి అన్నారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం నందు ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకొని పారిశుద్య కార్మికులకు ORS ప్యాకెట్స్ ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పారిశుధ్య కార్మికులకు తగు సూచనలు ఇచ్చాడు.ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ గజానంద్, మున్సిపాలిటీ సిబ్బంది, పారిశుద్య కార్మికులు పాల్గొన్నారు.

## ఉచిత వ్యాధి నిర్ధారణ పరీక్షలు

**సూర్య ఇబ్రహీంపట్నం**



ఇబ్రహీంపట్నం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డిప్యూటీ డి యం అండ్ హెచ్ ఓ ఆధ్వర్యంలో లెప్రసీ కేసు డిటెక్షన్ క్యాంపెయిన్ నిర్వహిం చారు. 35 మంది కుష్టు వ్యాధి అను మానితు లకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు అనంతరం వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో క్యాన్సర్ వ్యాధి లక్షణాలు నివారణ చర్యల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారి డాక్టర్ .వి. హరీష్ కుమార్, హీరియా నాయక్, వాళ్యనాయక్, డిపిఎమ్ఓ లు వి జయభాస్కర్ సిహెచ్ఓ, సి ఉదయ ప్రసాద్ ఫార్మసిస్ట్, కృపాకర్ ఎం పి హెచ్ ఈ ఓ రాజేందర్ నర్సింగ్ అధికారి, హేమలత పిహెచ్ఎన్, ఉష ఎం పి హెచ్ ఎస్, సుశీల ఎంపీహెచ్ఎస్ నరేష్ ల్యాబ్ టెక్నీషియన్, లక్ష్మణ్ రఫీ హెల్త్ అసిస్టెంట్లు పాల్గొన్నారు

## ఇన్చార్జ్ ఎంపీపీని సన్మానించిన కట్కూరి మల్లేష్

**సూర్య మల్యాల**



ఇటీవల మల్యాల ఇంచార్జ్ ఎంపీపీగా బాధ్య తలు చేపట్టిన పోతాని రవిని శనివారం టీఎస్ ఎస్ డబ్ల్యు జేఏ రాష్ట్ర అధ్యక్షులు కట్కూరి మల్లేష్ మండల పరిషత్ కార్యా లయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాం క్షలు తెలిపారు.

## అంతర్ జిల్లా చెక్ పోస్ట్ ఆకస్మిక తనిఖీ

### వాహనాలు క్షుణ్ణంగా తనిఖీ చేయాలి- ఏఎస్పి వినోద్ కుమార్

**సూర్య మల్లాపూర్**



పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో విధించిన ఎలక్షన్ కోడ్ లో భాగంగా అంతర్ జిల్లా సరిహద్దు గ్రామమైన ఓబులాపూర్ లో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను జిల్లా అదనపు ఎస్పీ వినోద్ కుమార్ శనివారం ఆకస్మిక తనిఖీ చేసి సంబంధిత రిజిస్టర్ లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఎస్పి మాట్లాడుతూ.. చెక్ పోస్టు వద్ద తనిఖీ చేస్తున్న సిబ్బంది అప్రమత్తంగా వుండాలని, ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తణిఖీ చేయాలని సూచించారు. పరిమితికి మించిన డబ్బు, అక్రమ మద్యం, ఆభరణాల తరలింపులను గుర్తించినట్లయితే వాటిని సీజ్ చేసే సమయంలో కచ్చితంగా వీడియో తీయాలని ఎంతటి వారైనా ఉపేక్షించకూడదని తెలిపారు. వీరి వెంట సిఐ నవీన్, మల్లాపూర్ ఎస్ఐ కిరణ్ కుమార్, సిబ్బంది వున్నారు.

## దమ్మన్నపేట అంగన్వాడి కేంద్రంలో అన్యువల్ డే

**సూర్య గొల్లపల్లి**



గొల్లపల్లి మండలంలోని దమ్మన్నపేట అంగ న్వాడీ కేంద్రంలో, అన్యువల్ డే శని వారం జరిగింది.అంగన్వాడి టీచర్ సైన్ల రజిత ఆధ్వ ర్యంలో, మూడు నుండి ఆరు సంవత్సర ముల పిల్లలు వారి యొక్క తల్లి దండ్రులు, గర్భని బాలింతలు వారందరూ, పాల్గొని ఆటపాటల విద్యగురించి, అలాగే ఆరోగ్య సూత్రాలు తెలుపుతూ ,ఆకుకూరలు, కూర గాయలు, క్యారెట్, బీట్రూట్స్ ఆరోగ్యవంతమైన ఆహారం తీసుకోవాలని రక్తహీనత ఉండకుండా చూసుకోవాలని వైద్యుల సూచన మేరకు గర్భిణీ ,భాలింతలు ఆరోగ్యంగా ఉండేందుకు, తగు జాగ్రత్తలు తీసుకోవాలని, కిశోర బాలికలు ఎదుగుదలపై వారికి సంబంధించిన ఆరోగ్యం విశాలపై అవగాహన కల్పిస్తూ కూరగాయలు ,ఆకుకూరలు, ఎక్కువ తీసుకోవాలని, అంగన్వాడీ అంటే ఆటపాటల విద్య అని, పాఠశాలకు చేర్పించే ముందు అంగన్వాడి స్కూలు ప్రాముఖ్యత గురించి తెలిపి వారికి సులువుగా, ఉంటుందని తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ సైన్ల రజిత గ్రామస్తులు, గర్భిణీలు ,బాలింతలు ,పిల్లలు ,తల్లిదండ్రులు ,పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామికి ప్రభుత్వ విప్ ప్రత్యేక పూజలు

**సూర్య గొల్లపల్లి**



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రాఘవ పట్నంలోని శ్రీ గుండు ఆంజనేయస్వామి సన్ని ధిలో శనివారం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలసి పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ ప్రత్యేక పూజలు చేసి ముడుపు కట్టారు. అలాగే శ్రీ గుండు ఆంజనేయ స్వామి ఆలయంలో దాదాపు 100 మంది హనుమాన్ దీక్ష తీసుకోగా వారికి విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గుండు ఆంజనేయ స్వామి ఆలయంలో భిక్ష ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పలు హామీలు అమలు చేసిందని పేర్కొన్నారు. గుండు ఆంజనేయ స్వామి ఆశీస్సులు ఉండాలని కోరారు. పెదపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ గత ప్రభుత్వం నిరుద్యోగుల సమస్యలను పట్టించుకోలేదని, ప్రాజెక్టు ల పేరుతో అవినీతికి పాల్పడిందని విమర్శించారు. ఉద్యోగ కల్పనకు కృషి చేస్తానని అన్నారు.

## ఆర్థిక సహాయం అందించిన మార్కండేయ సేవా సమితి సభ్యులు

**సూర్య మేడిపల్లి**



మండలకేంద్రంలో సంకు రాజలిం గం గత కొన్నిరోజుల క్రితం అనా రోగ్యంతో మరణించగా పెద్దది క్కును కోల్పోయిన అట్టి కుటుంబా నికి మార్కండేయ సేవా సమితి సభ్యులు శనివారం రోజు 5000ల రూపాయల ఆర్థిక సహాయం అందిం చారు.ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు కాంగ్రెస్ పార్టీ మేడిపల్లి మండల అధికార ప్రతినిధి చేపూరీ నాగరాజు,మ్యకల కిరణ్, కట్కం గంగాధర్, బండారి రమేష్, బండారి నరేష్,బండారి మహేష్,దాసరి బలరాం,వీర బత్తిని శేఖర్,కుందారపు రాము ఉన్నారు.వీరిని గ్రామ ప్రజలు అభినందించారు.

# స్ట్రాంగ్ రూములకు ఈవీఎం యంత్రాల తరలింపు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



అసెంబ్లీ సెగ్మెంట్లలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములకు ఈవీఎం యంత్రాలను తరలిస్తున్నామని పెద్దపల్లి రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో గోదాం నెంబర్ 3 లోని ఈవిఎం గోదాంను పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శనివారం అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి పరిశీలించారు. పెద్దపల్లి జిల్లా పరిధిలో ఉన్న 3 అసెంబ్లీ సెగ్మెంట్ల స్ట్రాంగ్ రూమ్ లకు మొదటి ఈవిఎం ర్యాండమైజేషన్ లో కేటాయించిన ఈవిఎం యంత్రాలను తరలిస్తున్నామని, రామగుండం అసెంబ్లీ సెగ్మెంట్ కు కేటాయించిన 325 బ్యాలెట్ యూనిట్లు, 325 కంట్రోల్ యూనిట్లు, 364 వివిప్యాట్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, టిటిఎస్, ఎన్టిపిసి లో స్ట్రాంగ్ రూమ్ లో భద్ర పర్చడం జరుగుతుందని అన్నారు.మంథని అసెంబ్లీ సెగ్మెంట్ కు కేటా యించిన 362 బ్యాలెట్ యూనిట్లు, 362 కంట్రోల్ యూనిట్లు, 406 వివిప్యాట్లు జెఎన్టియు కళాశాలలో, పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ కు కేటాయించిన 362 బ్యాలెట్ యూనిట్లు, 362 కంట్రోల్ యూనిట్లు, 406 వివిప్యాట్లు పెద్దపల్లి లోని వ్యవసాయ మార్కెట్ యార్డులో భద్ర పర్చడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట తహసిల్దార్ రాజ్ కుమార్, సంబంధిత అధికారులు, వివిధ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడిగా కొమురయ్య గౌడ్

**సూర్య-పెద్దపల్లి టౌన్**



తెలంగాణ రాష్ట్ర సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం సమావేశం పెద్దపల్లి నందన గార్డెన్ లో శనివారం నిర్వహించారు. ఈ సమావేశంలో పెద్దపల్లి జిల్లా అధ్యక్షులుగా పడాల కొమురయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శిగా బొంగొని సదయ్య గౌడ్‌లను రాష్ట్రఅధ్యక్షులు కోడూరి పరుశురాం గౌడ్ నియమించారు. ఈసందర్భంగా నియామక పత్రాలు అందజేశారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులను పూలమాలలు, శాలువాలతో సంఘం నాయకులు, సభ్యులు ఘనంగా సత్కరించారు. అనంతరం పడాల కొమురయ్య గౌడ్ మాట్లాడుతూ సంఘం నాయకుల సహకారంతో అన్ని గీత కార్మిక సంఘాలను కలుపుకొని త్వరలో జిల్లా సంఘంతో పాటు అనుబంధ సంఘాల ఎన్నిక పూర్తి చేస్తామని ప్రకటించారు. కార్యక్రమంలో ఫౌండర్ సభ్యులు సింగం సత్తయ్య గౌడ్, గోపగాని సారయ్య గౌడ్, ముత్యం శంకర్ గౌడ్, తాళ్లపల్లి లింగయ్య గౌడ్, బాలసాని వెంకటేశం గౌడ్, గంగాధరి రమేష్ గౌడ్, వివిధ మండలాలకు చెందిన ముఖ్య గౌడ నేతలు పాల్గొన్నారు.

## ఉపాధి పనులు రూ.2.16 కోట్లు... రికవరీ వెయ్యి రూపాయలు

**-3వ విడత ప్రజావేదిక -ఎన్నికల కోడ్ వేళ కూలీలు కరువు**

**సూర్య సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం జాతీయ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ 3వ విడత ప్రజా వేదిక సమావేశం జరిగింది. జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి (డి.ఆర్.డి.ఓ) రవీందర్ రాథోడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఎన్నికల కోడ్ దృష్ట్యా కార్యాలయం లోపే ఈ సామాజిక తనిఖీ నిర్వహించారు.1-4-2023 నుంచి 31-3-2024 వరకు రామగిరి మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో 279 పనులు నిర్వహించారు. లేబర్ కాంపోనెంట్ కింద రూ.2,04,57,282 లు, మెటీరియల్ కాంపోనెంట్ కింద రూ.11,47,338 లు కలుపుకుని మొత్తం రూ.2,16, 04,620 లు ఖర్చు చేశారు. ఇందులో రూ.1,000 లద్నాపూర్ గ్రామ పంచాయతీలో రికవరీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి.శైలజా రాణి, విజిలెన్స్ ఆఫీసర్ కొమురయ్య, అసిస్టెంట్ విజిలెన్స్ ఆఫీసర్ రాఘవులు, అంబుడ్స్ మెన్ తిమ్మరాజు శరత్ కుమార్, ఏపీడీ అమృత్ కుమార్,ఈసీ రాసపల్లి లక్ష్మణ్, టెక్నికల్ అసిస్టెంట్లు ఏలబోయిన మహేష్, మల్కా అఖిలా, లింగాల సుప్రియ, సిఓ లు సత్యం, సంధ్య, సోషల్ ఆడిటర్లు, డిఆర్పీలు, పంచాయితీ సెక్రటరీలు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## ప్రథమ వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

**సూర్య ముత్తారం**



ముత్తారం మండల కేంద్రానికి చెందిన కళ్యాణపు రాయమల్లు కుమారుడు కళ్యాణపు లక్ష్మీనారాయణ ప్రతిమ వర్ధంతి వేడుకల్లో పాల్గొని ఫోటోకి పూల మాలవేసి నివాళులు అర్పించిన ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడి కొండల్ రెడ్డి, గాధం శ్రీనివాస్, డాక్టర్ తాటిపాముల శంకర్, డాక్టర్ రామ్ రాజయ్య, సరస్వతి విద్యాలయం కరస్పాండెంట్ రాపల్లి అశోక్, ప్రధానోపాధ్యాయులు గాదెనవేని రమేష్, లక్కం ప్రభాకర్, కోల విజయ్, వెల్మరెడ్డి సంజీవరెడ్డి, నూనేటి కృష్ణ యాదవ్, పరుపాటి దేవేందర్ రెడ్డి, కొడారి మల్లేష్ యాదవ్, వెల్మరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సది తదితరులు పాల్గొన్నారు.

## నల్ల కరుణాకర్ రెడ్డి (అపర్ణ)కి సేవ మిత్ర అవార్డు

**సూర్య, సెంటినరీ కాలనీ**



గత మూడు దశాబ్దాలుగా మెడికల్ షాప్ మరియు హాస్పిటల్ మేనేజ్మెంట్ నిర్వహిస్తూ చాలా మంది పేద వారికి సహాయం చేస్తూ... దాదాపుగా ఆపదలో ఉన్న వారిని తన వంతు సహాయంగా ఆదుకుంటున్న నల్ల కరుణాకర్ రెడ్డి కి గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో చాలా మంచి సేవా తత్పరుడనే పేరు ఉంది. బూస లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రథమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని వివిధ రంగాలలో సామాజిక సేవ నిర్వహిస్తున్న వారిని అవార్డులు ఇచ్చి సత్కరించడం లో భాగంగా నల్ల కరుణాకర్ రెడ్డి సేవలను గుర్తించి బూస లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ సేవా మిత్ర అవార్డుతో ఘనంగా సన్మానించి సత్కరించింది. అవార్డు గ్రహీత నల్ల కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి ఏదో నాకు తోచినంత సహాయం చేసే వాడినని, బూస లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ గుర్తించి సేవా మిత్రా అవార్డు ఇవ్వడం నాపై మరింత బాధ్యతను పెంచిందని, సమాజంలో సేవా తత్పరితోనే మానవ బంధాలు మెరుగవుతాయని అన్నారు.

## నీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలి

**-జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత**

**సూర్య మంథని**



వేసవి కాలం దృష్ట్యా గ్రామాల్లో మంచినీటి ఎద్దడి లేకుండా సంబంధిత అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని పెద్దపల్లి జిల్లా పంచాయతీ అధికారి ఆశలత అన్నారు. శనివారం మంథని మండలం సూరయ్య పల్లి గ్రామంలోని పలు వార్డుల్లో ఆమె ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించి పరిసర ప్రాంతాలను సందర్శించి పారిశుధ్య పనులను పరిశీలించారు. గ్రామంలో ఎక్కడ అపరిశుభ్రం లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం గ్రామంలోని డంపింగ్ యార్డు, స్మశాన వాటిక, పారిశుధ్య పనులు తనిఖీ చేసి, వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆమె వెంట ఎం పీ ఓ ఆరిఫ్, పంచాయతీ కార్యదర్శి డి మౌనిక,, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో వాహనాల వేలం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

వివిధ కేసులలో పట్టుబడిన 5 వాహనాలను ఏప్రిల్ 25న ఉదయం 11 గంటలకు పెద్దపల్లి ఎక్సైజ్ స్టేషన్ లో వేలం వేస్తున్నట్లు జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి ఆర్.మహిపాల్ రెడ్డి తెలిపారు.వేలం వేయు వాహనాలలో హెూండా షైన్, బజాజ్ పల్సర్, హీరో గ్లామర్, హెూండా సిబి ట్విస్టర్ వాహనాలు రోడ్డు వర్త్ కండిషన్లో, టివిఎస్ స్టార్ సిటీ వాహనం స్క్రాప్ కండిషన్ లో ఉన్నట్లు, ఆసక్తి గలవారు వేలంలో పాల్గొనాలని తెలిపారు.

## ఇసుక అక్రమ రవాణా లారీ పట్టివేత

**-వ్యక్తిపై కేసు నమోదు**

**సూర్య ముత్తారం**



ముత్తారం మండలం సీతంపేట గ్రామపంచాయతీ పరిధిలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీని పట్టుకొని సంబంధిత వ్యక్తి పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై మధుసూదన్ రావు తెలిపారు. సీతంపేట గ్రామానికి చెందిన పులిపాక మహేష్ ఖమ్మంపల్లి మానేరువాగు నుండి అక్రమంగా ఇసుకను సీతంపేట శివారులో డంప్ చేసి తనకు గల సొంత లారీలో అక్రమంగా తరలిస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. ఇసుక తరలిస్తున్న లారీ సంబంధిత వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## వేసవి క్రీడా శిక్షణ శిబిరాల నిర్వహణకు దరఖాస్తుల ఆహ్వానం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పెద్దపల్లి జిల్లాలో వేసవి క్రీడా శిక్షణ శిబిరాల నిర్వహణకు ఆసక్తి గలవారు ఏప్రిల్ 25 లోపు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి ఏ.సురేష్ శనివారం తెలిపారు.రాష్ట్ర క్రీడ ప్రాధికారసంస్థ సహకారంతో జిల్లా కలెక్టర్ ఆదేశాలతో జిల్లా యువజన క్రీడా శాఖ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లో మే 1 నుంచి మే 31 వరకు 14 సంవత్సరాల లోపు బాల, బాలికలకు వివిధ క్రీడలలో వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు నిర్వహించాలని నిర్ణయించామని అన్నారు.వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు నిర్వహించేందుకు ఆసక్తి గల సీనియర్ క్రీడాకారులు, వ్యాయామ విద్య ఉపాధ్యాయులు తమ ప్రతిభకు సంబంధించిన ధ్రువ పత్రాలను జత చేస్తూ ఏదైనా ఒక క్రీడలో మాత్రమే శిక్షణ ఇచ్చేందుకు ఏప్రిల్ 25 లోగా సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని మొదటి అంతస్థు రూమ్ నెంబర్ 225 నందు గల జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని, మరిన్ని వివరాలకు సెల్‌ఫోన్ నెంబర్ 9440167222 నందు సంప్రదించాలని తెలిపారు.

## నర్సరీలో మొక్కలు పరిశీలన

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలం లోని రాంపల్లి లో నర్సరీ, సెగ్రిగేషన్ లను ఎంపీవో సుదర్శన్ పరిశీలించారు. చీకురాయి గ్రామంలో బోర్ చేతి పంపుల మరమ్మతులు చేపట్టారు. వేసవి దృష్ట్యా. ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా మరమ్మతులు చేసినట్లు ఎంపీవో సుదర్శన్ తెలిపారు. ఆయన వెంట కార్యదర్శులు శంకరయ్య, రాధ లు ఉన్నారు.

## ఉచిత కెరీర్ గైడెన్స్ వర్క్ షాప్

**సూర్య-పెద్దపల్లి టౌన్**



తెలంగాణ భవన నిర్మాణ కార్మిక శాఖ, ఆంధ్రప్రదేశ్ ,తెలంగాణ ప్రొడక్టివిటీ కౌన్సిల్ ట్రైనింగ్ డిపార్ట్మెంట్ తెలంగాణ భవన నిర్మాణ కార్మికశాఖ లో నమోదు అయిన కార్మికుల పిల్లలకు ఉచితంగా కెరీర్ గైడెన్స్ ,రెస్యూమ్ ప్రిపరేషన్ గురించి పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారము వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా ఎపిపిసి ప్రాజెక్ట్ లీడ్ దాసరి రాజేంద్ర, ఎపిపిసి ప్రాజెక్ట్ ఇన్చార్జి డి. ప్రకాష్ హాజరయ్యారు.. ఈ సందర్భంగా రాజేంద్ర మాట్లాడుతూ యువతలో నైపుణ్యం కొరతను తీర్చడం కోసం 41 రకాల కంప్యూటర్ కోర్స్ లను యాప్ ద్వారా ఆన్లైన్ లో ఉచితంగా శిక్షణ ఇచ్చి స్వయం ఉపాధి అవకాశలు కల్పిస్తుందని అన్నారు. ప్రకాష్ మాట్లాడుతూ ఈ శిక్షణ ను విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోని ఉపాధి అవకాశలు మెరుగు పరుచుకోవాలని అన్నారు. అనంతరం వారు 245 మంది విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేశారు.

# పురుగు మందుల వాడకంపై ర్యాలీ

## - సేంద్రియ ఎరువులు వాడాలని రైతులకు సూచన.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

బీసీఐ సంస్థ ఆధ్వర్యంలో కాల్వశ్రీరాంపూర్ మండలం పందిళ్ళ గ్రామంలో శనివారం ఆ సంస్థ ప్రతినిధులు, గ్రామస్తులు, రైతులు కలిసి పురుగుమందుల వాడకంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. 'రసాయన ఎరువులు వద్దు - సేంద్రియ ఎరువులే ముద్దు, పురుగు మందుల వాడకం తగ్గించుదాం - పర్యావరణాన్ని కాపాడుకుందాం' అంటూ గ్రామ వీధుల్లో ఫ్లెక్సీలతో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం పందిళ్ళ గ్రామంతో పాటు పరిసరాల్లోని పంట పొలాల్లో రైతులు, రైతు కూలీలతో సమావేశం ఏర్పాటు చేసి, పురుగుమందుల వాడకంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బీసీఐ సంస్థ ప్రతినిధులు పల్లె సాయి ప్రకాష్ రెడ్డి, తూండ్ల అరుణ లు మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ నిషేధించిన పురుగుమందులను పంటలకు వాడకూడదని, ఇది పర్యావరణానికి తీవ్ర నష్టం



కలిగించడమే కాకుండా మనుషులకు క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందన్నారు. పత్తి పంటకి ఇంకా ఇతర పంటలకు రెండు రకాల పురుగుమందులను కలిపి పిచికారి చేయకూడదని, దీనివల్ల పంటలను నాశనం చేసే చీడపురుగుల్లో రోగ నిరోధక శక్తి పెరిగి, పురుగు మందులు పనిచేయకుండా పోతాయన్నారు. ఈ విధమైన నిర్ణయాల వల్ల పంటల దిగుబడి గణనీయంగా తగ్గడమే కాకుండా, రైతుల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటుందన్నారు. పత్తి రైతులు ప్రత్యేకంగా ప్రపంచ ఆరోగ్య సంస్థ నిషేధించిన మోనోక్రోటోఫాస్ వంటి పురుగుమందులను వాడకూడదని సూచించారు. రైతులు పత్తి, ఇతర పంటలకు పురుగుమందులు పిచికారి చేసేటప్పుడు తప్పకుండా వ్యక్తిగత రక్షణ దుస్తులను ధరించాలని, విషపూరితమైన ఆ మందు శరీరం మీద పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వారు సూచించారు. ఈ సందర్భంగా వారు పంటలకు ఏ విధంగా పురుగుమందులు పిచికారి చేయాలో ఒంటినిండా మాస్క్ ధరించి చూపించారు. పంటలకు రసాయనిక పురుగు మందులు వాడడం వలన కలిగే నష్టాలను వారు ఈ సందర్భంగా రైతులకు వివరించారు. రైతులు సేంద్రియ ఎరువులు, ప్రకృతి సంబంధమైన సహజమైన ఎరువులను వాడడం అలవాటు చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బిసిఐ ప్రతినిధులు సాయి ప్రకాష్ రెడ్డి, తూండ్ల అరుణ, రైతులు, గ్రామస్తులు, పలువురు పాల్గొన్నారు,

## ఆర్థిక సహాయం అందించిన మార్కండేయ సేవా సమితి సభ్యులు:

**సూర్య మేడిపల్లి**



మండలకేంద్రంలో సంకు రాజ లింగం గత కొన్నిరోజుల క్రితం అనారోగ్యంతో మరణించగా పెద్దదిక్కును కోల్పోయిన అట్టి కుటుంభానికి మార్కండేయ సేవా సమితి సభ్యులు శనివారం రోజు 5000ల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు కాంగ్రెస్ పార్టీ మేడిపల్లి మండల అధికార ప్రతినిధి చేపూరీ నాగరాజు,మ్యకల కిరణ్, కట్కం గంగాధర్, బండారి రమేష్, బండారి నరేష్,బండారి మహేష్,దాసరి బలరాం,వీర బత్తిని శేఖర్,కుందారపు రాము ఉన్నారు. వీరిని గ్రామ ప్రజలు అభినందించారు.

## మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ లో చేరిక:

**సూర్య మేడిపల్లి**



మండలంలోని పొరుమల్ల గ్రామ మాజీ సర్పంచ్ బీ అర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు తొకల రవీందర్ శనివారం రోజు మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ ఏనుగు రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొన్నాడు. ఈ సందర్భంగా ఆయనతో పాటు యువ యూత్ ప్రెసిడెంట్ ఐలవేని వెంకటేష్,మరికొందరు నాయకులు కాంగ్రెస్ పార్టీ లో చేరారు.

## గ్రామపంచాయతీలో విచారణ చేస్తున్న డిఎల్పిఓ

**సూర్య శంకరపట్నం 3**



ఓ ఇంటిని తప్పుడు దృవపత్రాలను సమర్పించి గ్రామపంచాయతీ కార్యాలయంలో మార్పిడి చేసుకున్నారని బాధితుడు ఫిర్యాదు మేరకు శనివారం మొలంగూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో కరీంనగర్ డిఎల్పిఓ ఎస్కే ఖలీల్ అహ్మద్ విచారణ నిర్వహించినట్లు ఎంపీ ఓ ఖాజా బషిరోద్దిన్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ ఓ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలోని ఒకటవ వార్డులో ఓ ఇల్లును తప్పుడు గృహపత్రాలతో తమకు సమాచారం లేకుండా మార్కెట్ చేసుకున్నారని, ఓ వ్యక్తి జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయగా జిల్లా కలెక్టర్ ఆదేశం మేరకు జిల్లా డిప్యూటీ పంచాయతీ అధికారి ఎస్కే జలీల్ క్షేత్రస్థాయి విచారణ చేసి పూర్తి సమాచారాన్ని సేకరించి జిల్లా కలెక్టర్ కు సమర్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఎంపీటీసీ ఎస్కేమోన్, మాజీ ఎంపీటీసీ వావిలాల రాజు, మైనారిటీ నాయకులు ఖాజా కలీం, అఫ్జల్ బాధిత కుటుంబ సభ్యులు, కొనుగోలుదారులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## తోటమాలి, నర్సరీ కార్మికులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేత

**సూర్య, సెంటినరీ కాలనీ**



వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ఆర్జీ-3 డివిజన్ లో పనిచేసే తోటమాలి కార్మికులకు, నర్సరీ కార్మికు లకు పని వేళలు మార్చి ఓఆర్ఎస్ ప్యాకెట్లు యాజ మాన్యం ఇవ్వడం జరిగిందని సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న తెలిపారు. ఐఎఫ్టీయూ యూనియన్ విజ్ఞప్తి మేరకు ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకర్ రావు, ఫారెస్ట్ డీజీఎం బానోత్ కర్ణ నాయక్ స్పందించి ఈ కార్మికులకు పనివేళలు మార్చి ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శేఖర్, నరేందర్, మహేందర్, నరేష్, సంతోష్, రేణుక, వాక్య, తిరుమల, లక్ష్మి, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు పై అవగాహన ర్యాలీ.

**సూర్య ఓదెల**

ఓదెల మండల కేంద్రంలో తహసిల్దార్ ఆధ్వర్యంలో సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్ ప్రోగ్రాం ( స్వీప్) నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు ఓటు హక్కు పై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన ప్రాథమిక పరిజ్ఞానాన్ని వారికి అందించడానికి కృషి చేస్తున్నామని, ఓటరు అక్షరాస్యత ఎన్నికల సంఘం యొక్క ప్రధాన లక్ష్యం అని తెలిపారు. అర్హులైన పౌరులందరూ ఓటు హక్కును వినియోగించుకునేలా ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ఉద్దేశం అని ఆయన అన్నారు. కార్యక్రమంలో తహసిల్దార్ యాకన్న, ఎంపీడీవో తిరుపతి ,మండల వైద్యాధికారి సహాబాజిఖాన్, ఆర్ ఐ రాజేందర్, నర్సింగం, రెవెన్యూ స్టాఫ్ రామ్మూర్తి, కిరణ్ ,మౌనిక, రజిత, కృష్ణ ,బాపు, రాజం, హైదర్ ,బి ఎల్ వో లు, మండల పరిషత్ సిబ్బంది ,వైద్య సిబ్బంది ,రేషన్ డీలర్స్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ కథ సీడి ఆవిష్కరణ

**సూర్య ముత్తారం**



ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన కొలిపాక శ్రీకాంత్ రచించిన అమ్మ కథ సిడిని ఆవిష్కరించారు. ఒక తల్లి తన పిల్లల కోసం ఎన్ని కష్టాలైనా ఎన్ని అవమానాలైన భరించి పిల్లల భవిష్యత్తు కోసం కష్టపడి పెంచడం జరుగుతుందని ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొద్ద బాలాజీ, పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మాజీ జెడ్పిటిసి చొప్పరి సదానందం అన్నారు. ఈ కార్యక్రమంలో ముత్తారం సర్పంచ్ తూటీ రజిత రఫీ, పెద్దపల్లి జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, మైనార్టీ అధ్యక్షుడు వాజిద్ పాషా, కిసాన్ సెల్ అధ్యక్షులు గాదం శ్రీనివాస్, సోషల్ మీడియా ఇన్చార్జ కోల విజయ్, డాక్టర్ కె.వి చారి, బాలసాని రాజు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మానసిక వికలాంగులకు అన్నదానం....

**సూర్య-పెద్దపల్లి టౌన్**



తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, పెద్ద పల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ జన్మదినం సందర్భంగా పెద్దపల్లి స్పూర్తి మానసిక వికలాంగుల ఆశ్రమంలో కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొప్పుల ఈశ్వర్ వీరాభిమాని పేరుమండ్ల రవళి, ఎండి ఖాదర్, మొగిలి తిరుపతి, దర్ముల రవి, గడ్డం శ్యామ్, జునేది ఖాన్, శ్రీధర్ పటేల్,పోలవేణి నరేష్, అవుల జయరాజు, సంతోష్, కొంకటి తిరుపతి లు వున్నారు.

## అంబేద్కర్ సంఘం, ప్రజా సంఘాల జేఏసీకి బొంకూరీ సురేందర్ రాజీనామా.

**సూర్య పెద్దపల్లి**



తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం, తెలంగాణ ప్రజా సంఘాల జేఏసీకి రాజీనామా చేస్తున్నట్లు బొంకూరి సురేందర్ సన్నీ ప్రకటించారు. శనివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో సన్నీ మాట్లాడుతూ ఇప్పటికే రాజీనామా లేఖను ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ గజ్జెల కాంతంకు పంపించి ఆమోదించాలని కోరినట్లు తెలిపారు. 2001 నుంచి దళితుల సమస్యలపై ఉద్యమించానని, తెలంగాణ ఉద్యమంలోనూ జేఏసీలో కీలకపాత్ర పోషించినట్లు వివరించారు. వ్యక్తిగత కారణాలతోనే రాజీనామా నిర్ణయం తీసుకున్నానని, ఇన్నాళ్లు తనకు సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. మాదిగ

## అమ్మాయి పెళ్లికి రూ.24 వేల అందజేత



**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ మండల కేంద్రం లోని ఇస్లాం నగర్ కు చెందిన పేద అమ్మాయి సానియా పెండ్లికి 24 వేల రూపాయలను సీనియర్ జర్నలిస్టు జబ్బర్ ఖాన్ ఆధ్వర్యంలో అందజేశారు. తమ కూతురు వివాహానికి సహాయం చేయవలసిందిగా సానియా తల్లి కోరగా దీంతో జబ్బర్ ఖాన్ తమ బంధు మిత్రుల సహాయంతో 24 వేల రూపాయలను జమ చేశారు. ఈనెల 21న పెళ్లి సందర్భంగా కమాన్ పూర్ మండల కేంద్రంలోని కమ్యూనిటీ హాల్ లో డబ్బులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో షౌకత్ ఖాన్, లల్లు, బాబా సయ్యద్, నజీబ్, అఫ్జల్, దావూద్, అస్గర్, సలీం, మోయిన్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో హనుమాన్ భక్తుల సందడి

**సూర్య, సెంటినరీ కాలనీ**



గ్రామాల్లో హనుమాన్ భక్తుల సందడి పెరిగింది. రాబోయే హనుమాన్ జయంతి సందర్భంగా అన్ని గ్రామాల్లో హనుమాన్ భక్తులు మాలలు వేసుకున్నారు. 21 రోజులు హనుమాన్ భక్తులు దీక్ష నిర్వహిస్తారు. ఈ నెల 23వ తేదీన హనుమాన్ జయంతి అన్ని గ్రామాల్లో ఘనంగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా గ్రామాల్లో హనుమాన్ భక్తులు భక్తి పారవశ్యం తో పూజలు చేస్తున్నారు. రాత్రి వేళ హనుమాన్ దేవాలయాల్లో భజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

## ఇంటింటికి కరపత్రాల పంపిణి

**సూర్య కోరుట్ల టౌన్**



తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి, జగిత్యాల జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమీషనర్ కోరుట్ల ఆదేశాల మేరకు పట్టణంలో ఉన్న ఓటర్ల కు ఇంటింటికి తిరుగుతూ శనివారం కరపత్రాలను పంపిణి చేశారు. డబ్బులు, మద్యం వంటి ప్రలోబాలకు లొంగకుండా, సరైన అభ్యర్థిని ఎన్నుకోవాలని, ఎన్నికల ప్రవర్తన నీయమవాలిని ఎవరు ఊల్లంగించవద్దని కరపత్రం లు సూచించారు. ఈ కార్యక్రమం లో మెప్మా సిబ్బంది, ఆర్పి లు పాల్గొన్నారు.

# నేతన్నలకు ఊరట.. 50 కోట్ల బకాయిలు విడుదల

## - దశలవారీగా బకాయిల చెల్లింపునకు సీఎం నిర్ణయం

## - సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ సంక్షోభ నివారణకు చర్యలు - సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



సంక్షోభంలో చిక్కుకున్న సిరిసిల్ల నేత నెలకు రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. గత ప్రభుత్వ హయాములో సిరిసిల్ల నేత పరిశ్రమకు బకాయి పడ్డ 351 కోట్లలో 50 కోట్ల రూపాయలను విడుదల చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ నిర్ణయంతో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు ఊరట లభించింది. చేయడానికి పని లేక, ప్రభుత్వ బకాయిలు రాక ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్న సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ ప్రభుత్వ నిర్ణయంతో హర్షం వ్యక్తం చేస్తుంది

### - బకాయిల విడుదలకు సీఎం ఆదేశాలు

సిరిసిల్ల నేత కార్మికులకు చెల్లించాల్సిన బకాయిల్లో రూ.50 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం టెస్కో సంస్థకు శుక్రవారం విడుదల చేసింది. పెండింగ్ లో ఉన్న మిగతా బకాయిలను కూడా వీలైనంత తొందరలోనే విడుదల చేయాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

గత ఏడాది బతుకమ్మ చీరలకు సంబంధించి అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం దాదాపు రూ.351 కోట్ల బిల్లులు చెల్లించకుండా బకాయి పడింది. దీంతో వేలాది కార్మిక కుటుంబాలు ఆందోళనకు గురయ్యాయి. ప్రభుత్వ ఆర్డర్లు లేక ప్రైవేటు ఆర్డర్లను తీసుకునేందుకు అవసరమైన ఆర్థిక వనరులు లేక వస్త్ర పరిశ్రమ సంక్షోభంలో చిక్కుకుపోయింది. ఈ నేపథ్యంలోసిరిసిల్లలో కార్మికులు వరుసగా ఆందోళనలు చేయడంతో పాటు బకాయిలను చెల్లించి తమను ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్, వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పలుమార్లు అక్కడి కార్మికులు, ఆసాములతో చర్చలు జరిపారు. కార్మికుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని బకాయిలు విడుదల చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సీఎం దృష్టికి తీసుకెళ్లారు.స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే బకాయిలను విడుదల చేయాలని అధికారులను ఆదేశించారు. ఆర్థిక వెసులుబాటును దృష్టిలో పెట్టుకొని బకాయిలను క్లియర్ చేయాలని చెప్పారు. నేతన్నలు ఇబ్బంది పడకుండా ప్రభుత్వం తగిన చర్యలు చేపడుతుందని, ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లించేలా ఏర్పాట్లు చేస్తుందని భరోసా ఇచ్చారు.

### - నేత కార్మికుల ఉపాధికి ప్రభుత్వ ప్రణాళికలు

సంక్షోభంలో చిక్కుకున్న సిరిసిల్ల నేత కార్మికులను ఆదుకునేందుకు అవసరమైన అన్ని ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు రాష్ట్రమంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం గడిచిన మూడు నెలల్లో సమగ్ర శిక్షా అభయాన్ యూనిఫామ్ల తయారీకి సుమారు రూ. 47 కోట్లు అడ్వాన్సుగా చెల్లించింది. నూలు కొనుగోలు మరియు సైజింగ్ కు రూ. 14 కోట్లు విడుదల చేసింది. వీటితో పాటు గతంలో ఉన్న బకాయిలకు సంబంధించి రూ.50 కోట్లు చెల్లింపునకు సీఎం తీసుకున్న నిర్ణయం నేత పరిశ్రమకు ఊరటనిచ్చినట్లయింది. మరోవైపు నేత కార్మికులకు సంవత్సరం పొడవునా ఉపాధి కల్పించేందుకు అవసరమైన ప్రణాళికలు చేపడుతున్నట్లు పొన్నం ప్రభాకర్ వెల్లడించారు సిరిసిల్ల నేతన్నల అభివృద్ధికి ప్రభుత్వం త్వరగా చర్యలు తీసుకుంటేనే వస్త్ర పరిశ్రమకు పునర్ వైభవం రానుంది.

### - సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు రావలసిన బకాయిలకు సంబంధించి 50 కోట్ల రూపాయలను విడుదల చేయడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి వస్త్ర పరిశ్రమ నాయకులు పాలాభిషేకం చేశారు. సిరిసిల్ల నేతను ఆదుకునేందుకు 50 కోట్ల రూపాయలు విడుదల చేయడం పట్ల వారు ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు మిగిలిన బాకాయిలను కూడా వెంటనే చెల్లించాలని విజ్ఞప్తి చేశారు.



## ఘనంగా ఎమ్మెల్యే దంపతుల పెళ్లిరోజు వేడుకలు

**సూర్య వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజు పల్లిలో శనివారం కాంగ్రెస్ పార్టీ శ్రేణుల అధ్వర్యంలో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు,కాంగ్రెస్ పార్టీ జిల్లాధ్యక్షులు ఆది శ్రీనివాస్-వనజ దంపతుల పెళ్లిరోజు వేడుకలను పురస్కరించుకొని కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచి ఘనంగా నిర్వహిం చారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు మాట్లాడుతూ ఆదర్శ దంపతులైన ఆది శ్రీనివాస్-వనజ దంపతులు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, ఇలాంటి పెళ్లిరోజు వేడుకలను మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సంఘ స్వామి యాదవ్, కాంగ్రెస్ నాయకులు పొన్నాల మోహన్, స్తంభంపల్లి తిరుపతి,లింగంపల్లి కిరణ్,తంపుల అంజయ్య, అవదూత తిరుపతి,బొల్లారం బాబు,బూర శ్రీనివాస్,నాగి కరుణాకర్,జగన్ విక్కుర్తి, మల్లేశం,తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,గ్రామస్తులు పాల్గొన్నారు

## గోశాలకు వరిగడ్డి వితరణ

**సూర్య వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ రాజన్న ఆలయ గోశాలలోని ఆవుల కోడెలకు పెద్దపల్లి జిల్లా కేంద్రానికి చెందిన సి. హెచ్. మల్లయ్య అను వ్యక్తి శనివారం ల్పశుదాన నిమిత్తం 4,000 కేజీల వరిగడ్డిని సీనియర్ అసిస్టెంట్ వి.శ్యాం సమక్షంలో వితరణ చేయడం జరిగింది.

## ఉపాధి హామీ కార్మికులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

**సూర్య వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ రూరల్ మండలంలోని వట్టెంల గ్రామంలో శనివారం పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా మే13 న జరిగే పార్లమెంటు ఎన్నికల్లో భాజాపా ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ గెలుపే లక్ష్యంగా " ఫిర్ ఏక్ బార్-మోడీ సర్కార్ " అనే నినాదంతో ఆబ్కీ బార్ 400 అనే నినాదంతో గడపగడపకూ ప్రచారం నిర్వహించి, అనంతరం ఉపాధి హామీ కార్మికుల వద్దకు వెళ్లి మహిళలందరికీ,అక్కడ పనిచేస్తున్న అందరికీ మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా భాజపా రూరల్ మండల అధ్యక్షులు జక్కుల తిరుపతి మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో భారతదేశన్ని అగ్రస్థానంలో నిలిపిన నరేంద్ర మోడీ,భాజపా గెలుపే లక్ష్యంగా ప్రజలందరూ ప్రచార కార్యక్రమంలో పాల్గొని ప్రజలందరూ పెద్ద ఎత్తున మద్దతు తెలపడం హర్షణీయమని నరేంద్ర మోడీ,భాజపా కమలం పువ్వు గుర్తుకు ఓటు వేస్తామని మహిళలు అందరూ ముక్తకంఠంతో స్వచ్ఛందంగా తెలుపడాన్ని స్వాగతిస్తూ భాజపా కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బండి సంజయ్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ఎగుర్ల అనిల్, మండల కార్యదర్శి ముష్కం సంజీవ్,బోగోజు అరుణ్, చంద్రశేఖర్,వెంకటేష్,మణి సాయి,వంశీ,చిరు, తదితర భాజపా శ్రేణులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ లక్ష్మీ వేంటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం

**సూర్య వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ మండలంలోని నూకలమర్రి గ్రామం లో పురాతనమైన ఆలయమైన శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆల యంలో శనివారం అత్యంత వైభవం గా శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని శ్రీ హనుమాన్ భక్తుల మండలి అధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా గ్రామస్తులు అమ్మవారికి ఓడి బియ్యం,కట్న కానుకలు సమర్పించి, కళ్యాణం లో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని,భక్తిశ్రద్ధలతో కళ్యాణం తిలకించి,తీర్థ ప్రసాదములు స్వీకరించి, గ్రామస్తులు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ప్రజలు పాల్గొన్నారు.

## విజయవంతంగా ముగిసిన అగ్ని మాపక వారోత్సవాలు

**-వారంపాటు అవగాహన కార్యక్రమాలు**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



జిల్లా వ్యాప్తంగా ఈ నెల 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు జరిగిన అగ్ని మాపక వారోత్సవాలు నేటితో ముగిశాయని సిరిసిల్ల ఫైర్ ఆఫీసర్ నరసింహా చారి ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 14, 1944 సంవత్సరంలో విక్టోరియా డాక్ యార్డ్ లోని ఒక నౌకలో అగ్ని ప్రమాదం సంభవించి విధి నిర్వహణలో మరణించిన 66 మంది అగ్ని మాపక సిబ్బంది స్మారకార్థం వారికి ఈ నెల 14వ తేదీన నివాళులు అర్పించామని పేర్కొన్నారు. తమ శాఖ రూపొందించిన పోస్టర్లు, పాంప్లెట్స్, స్టికర్స్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదయంలోని తన ఛాంబర్లో కలెక్టర్ అనురాగ్ జయంతి ఆవిష్కరించారని గుర్తు చేశారు. 15 వ తేదీన జనాల రద్దీ ఎక్కువగా ఉండే సిరిసిల్ల పాత బస్టాండ్ నేతన్న విగ్రహం వద్ద, అంబేద్కర్ చౌక్, కొత్త బస్టాండ్ వద్ద అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. ఈ నెల 16వ తేదీన జిల్లా లోని



అపార్ట్మెంట్స్ లో సిలిండర్లు, విద్యుత్ పరికరాల వినియోగంలో జాగ్రత్తలు, మంటలు అంటుకుంటే ఆర్పే విధానంపై శిక్షణ నిర్వహించామన్నారు.ఈ నెల 17వ తేదీన హాస్పిటల్లో, 18 న పరిశ్రమలు, రైస్ మిల్లులు, పెట్రోల్ బంకులు, సిలిండర్ల గోడౌన్ ల వద్ద అగ్ని ప్రమాదాల నివారణ చర్యలపై వివరించామని, 19న దుకాణాల వద్ద అవగాహన కల్పించామని తెలిపారు. మంటలు ఆర్పివేసే పరికరాల వినియోగంపై ఆయా సంస్థల్లో పనిచేసే సిబ్బం దికి వివరించామని, అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని పేర్కొన్నారు.

## రాజన్న సేవలో వెలిచాల రాజేందర్ రావు

**సూర్య వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి ని కరీంనగర్ కాంగ్రెస్ ఎంపీ టికెట్ ఆశిస్తున్న అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు తన కుమార్తెతో కలిసి శనివారం స్వామివారికి అత్యంత ప్రీతికరమైన కోడె మొక్కును చెల్లించుకున్నారు. తొలుత ఆలయ అర్చకులు రాజేందర్ రావుకు స్వాగతం పలికారు.అనంతరం గర్భ గుడిలోకి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించి, దర్శించుకున్నారు.రాజేందర్ రావు వెంట వేములవాడ ఎమ్మెల్యే తనయుడు,యువ నాయకులు ఆది కార్తీక్,తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

# పార్లమెంట్ లో గళమెత్తే గొంతుకను గెలిపించండి

## - టిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్

**సూర్య, హుజురాబాద్**



కేంద్రంలో ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మనకోసం ఒక గొంతుక అవసరమని, మన హక్కులను సాధించుకోవడానికి పార్లమెంట్ లో గళమెత్తె గొంతుకైన నన్ను గెలిపించాలని కరీంన గర్ పార్లమెంట్ టిఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. శనివారం హుజురా బాద్ పట్టణంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో వాకర్స్ తో, హెూటల్లో కార్యకర్త లతో, వివిధ వీధుల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడగందే అమ్మ అయినా అన్నం పెట్టదు అన్న చందంగా పార్లమెంట్ లో మనకోసం మన సమస్యలపై మాట్లాడే వారు ఒకరు ఉండాలని అప్పుడే కేంద్రం లో ఉన్న ఏ పార్టీ అయినా దిగి వస్తుందని అన్నారు. గతంలో పార్లమెంట్ సభ్యుడుగా ఉన్న సమయంలో 136 సార్లు మన సమస్యలపై మాట్లాడానని అన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో పని చేసే టీచర్ల ప్రయోజనాల కోసం ప్రైవేట్ బిల్లును సైతం పెట్టినట్లు ఆయన అన్నారు. సమస్యల సాధన పై ఒక అవగాహన ఉన్నప్పుడే ఇది సాధ్యమవుతుందని, అందుకే జిల్లాలోని అనేక సమస్యలపై ప్రశ్నించడం ద్వారా నిధులు సాధించానని అన్నారు. హైవే రోడ్డు పనులు, హసన్ పర్తి నుండి కరీంనగర్ రైల్వే లైన్ పనులు, బిజిగిరి షరీఫ్ రైల్వే ఓవర్ బ్రిడ్జి, అనేక జాతీయ రహదారుల సాధన తన హయాంలోనే జరిగిం దని అన్నారు. పార్టీలకతీతంగా ప్రజలు ఆలోచించి మీకోసం కొట్లాడే నాయకులను గెలి పించినప్పుడే పనులు జరుగుతాయని అన్నారు. రాజకీయాల కోసం మతాలను అడ్డుపెట్టుకోవడం తనకు చేతకాదనీ అన్నారు. పదేళ్ల ఎంపీ పదవి కాలంలో అనేక పర్యాయాలు ప్రజా సమస్యలపై పార్లమెంటులో నా గొంతు విప్పానని అన్నారు. పార్లమెంట్ లో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు కోసం తాను కృషి చేసినట్లు, అది ప్రజాస్వామ్య వాదులు అందరికీ తెలుసునని అన్నారు. గత ఎన్నికల్లో కరీంనగర్ లో ఎంపీగా ఓడిపోయినప్పటికీ ప్రజలను వదిలిపెట్టి పోలేదని ఎప్పుడూ ఈ ప్రాంతంలోనే పర్యటనలు చేశానని, ఏ సమస్య వచ్చినా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లానని అన్నారు. ప్రజలు విజ్ఞతతో ఆలోచించి మీకోసం పనిచేసే నాయకుడిని గెలిపించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎంపీ బండి సంజయ్ రాజకీయాల కోసం కాకుండా అభివృద్ధి పనుల కోసం హుజురాబాద్ నియోజకవర్గం లో ఎప్పుడైనా పర్యటించారని ఆయన ప్రశ్నించారు. మతం పేరును రాజకీయాలకు వాడుకో రాదని అన్నారు. బండి సంజయ్ ఎప్పుడైనా ఒక గుడి గాని ఒక బడి గాని కరీంనగర్ నియోజకవర్గానికి తెచ్చాడా అని అన్నారు. తిరుపతి దేవస్థానం నుండి నిధులు తెచ్చి కరీంనగర్ లో గుడి నిర్మాణం జరుగు తుందని అన్నారు. అభివృద్ధి పనులు ఈ ప్రభుత్వం ఉన్నప్పటికీ ఆగడం సరికాదని, హుజు రాబాద్ లో స్టేడియం పనులను ఆపడం కాంగ్రెస్ నాయకులకు తగదని ఆయన అన్నారు. ఇప్పటి కైనా కాంగ్రెస్ నాయకులు ప్రజలకు అవసరమైన పనులను ఆపి వేయడం మానుకోవాలని, లేకపోతే హైకోర్టు వెళ్లి స్టేడియం పనులు పూర్తి చేసేలా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, టూరిజం డెవలప్ మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, ఐలయ్య, పలువురు కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 3వ రోజు ఆరుగురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి పార్లమెంటు స్థానానికి మూడవ రోజు ఆరుగురు అభ్య ర్థులు నామినేషన్లు దాఖలు చేశా రు. నామినేషన్ పత్రాలు ఎన్నికల రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కు అందజేశారు. స్వతంత్ర అభ్యర్థులుగా గవ్వల శ్రీకాంత్, లింగాల లచ్చయ్య , మేకల అక్షయ్ కుమార్, జాడి ప్రేమ్ సాగర్ , కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కట్కూరి సందీప్ , పిపుల్స్ పార్టీ ఆఫ్ ఇండియా (డెమోక్రటిక్) పార్టీ అభ్యర్థిగా మోతే నరేష్ తలా ఒక సెట్ నామినేషన్ పత్రాలు దాఖలు చేశారని, ఇప్పటి వరకు మూడు రోజులు కలుపుకొని పద మూడు మంది అభ్యర్థులు నామినేషన్ లు దాఖలు చేసినట్లు పెద్దపల్లి పార్లమెంటు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ తెలిపారు.

# పెండింగ్ కేసులను త్వరతగతిన పూర్తి చేసేలా చూడాలి

## - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్.

## - ఇల్లంతకుంట పోలీస్ ఠాణ ను ఎస్పీ ఆకస్మిక తనిఖీ.

**సూర్య,ఇల్లంతకుంట**



పోలీస్ స్టేషన్ లో గల పెండింగ్ కేసుల వివరాలు తెలుసుకొని త్వరతగతిన పూర్తి చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. శనివారం ఇల్లంతకుంట పోలీస్ ఠాణ ను ఎస్పీ ఆకస్మిక తనిఖీ నిర్వహించి స్టేషన్ పరిసరాలతో పాటు, పోలీస్ స్టేషన్లో పలు రికార్డులను పరిశీలించి,పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి నేరాలు జరుగుతున్నాయనే అంశాలను అడిగి తెలుసుకొని నేరాల నియాత్రణకు కృషి చేయాలన్నారు. అనంతరం ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కి వచ్చే ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా అధికారులు ,సిబ్బంది విధులు నిర్వహించాలని, బ్లూకోట్స్ ,పెట్రో కార్ సిబ్బంది 24 గంటలపాటు ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహించాలని సూచించారు. పోలీసు సిబ్బంది ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ తమ తమ విధులు క్రమశిక్షణతో నిర్వహించాలని,విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, సిబ్బందికి ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకరావాలన్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలో విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా ప్రతి రోజు వాహనాల తనిఖీ, డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిని గుర్తించి కేసులు నమోదు చేయాలన్నారు. లోక్ సభ ఎన్నికల సందర్బంగా ఎన్నికలు శాంతియుతంగా జరిగేలా, ఎన్నికల సమయంలో సమస్యలును సృష్టించే వారి పై పూర్తి నిఘా ఉంచాలన్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలోని నేరస్తుల, రౌడీ షీటర్ల వివరాలు,స్టేషన్ పరిధిలో గల సమస్యాత్మక, సున్నితమైన పోలింగ్ కేంద్రాల వివరాలు తెలుసుకున్నారు. గతంలో ఎన్నికల సమయంలో గొడవలు చేసిన లేదా అల్లర్లను సృష్టించి, ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే వారిపై పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని,వారిని సంబంధిత అధికారుల ఎదుట బైండోవర్ చేయాలన్నారు. లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాల్లో జిల్లా , కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్,రూట్ మార్చ్ లు నిర్వహించి ఓటర్ల కు భద్రతా భావాన్ని కలిగించాలన్నారు. ఎస్పీ వెంట సి.ఐ సదన్ కుమార్,ఎస్.ఐ రాజు, సిబ్బంది ఉన్నారు.

# శ్రీ హనుమాన్ జయంతి వేడుకలకు సర్వం ఏర్పాట్లు సిద్ధం

## - రాజన్న ఆలయ ఈ.ఓ. : డి. కృష్ణ ప్రసాద్

**సూర్య,వేములవాడ**

రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర ఆలయంలో అనుబంధ ఆలయాల్లో ఈ నెల 23న జరగనున్న శ్రీ హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు సర్వం ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు రాజన్నాలయ కార్య నిర్వహణ అధికారి డి. కృష్ణ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఉదయం 6 గంటలకు మంగళ వాయిద్యాలతో శ్రీ భీమేశ్వర స్వామి వారి ఆలయంలో గల శ్రీ ఆంజనేయ స్వామి వారి సన్నిధికి చేరుకొని స్వామివారికి శ్రీ మన్యుసూక్తం-పంచసూక్తం-దశ శాంతి వేదమంత్రాలతో మహా అభిషేకం నిర్వహించి అనంతరం చందన లేపనం చేసి అష్టోత్తర శతవార్చన చేసి అనంతరం ఆలయ అన్ని అనుబంధ దేవాలయాలలో గల ఆంజనేయ స్వామి మూర్తులకు చందన లేపనం అర్చనలు జరుపబడును. శ్రీ నగరేశ్వర స్వామి వారి ఆలయం,శ్రీ కేదారేశ్వర స్వామి ఆలయం,మంట ఆంజనేయ స్వామి ఆలయం, ఉప్పుగడ్డ ఆంజనేయస్వామి ఆలయం,కార్యాలయం వద్ద గల ఆంజనేయ స్వామి ఆలయం, ధర్మగుండం వద్ద గల ఆంజనేయస్వామి విగ్రహం, శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వద్ద గల ఆంజనేయ ఆలయం, శ్రీ హనుమాన్ స్వామి జయంతి ఉత్సవ



వేడుకలు జరుగుతాయని,వేడుకలకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి డి. కృష్ణ ప్రసాద్ వెల్లడించారు.

# కరీంనగర్ వ్యాప్తంగా నిర్వహించిన వాహన తనిఖీల్లో భారీగా నగదు పట్టివేత

## కరీంనగర్ టౌన్ ఏసీపీ గోపతి నరేందర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా, ఎన్నికల కోడ్ వెలువడినందున అక్రమ డబ్బు, మద్యం సరఫరా అరికట్టేందుకు కరీంనగర్ లోని పలుచోట్ల నిర్వహించిన వాహన తనిఖీల్లో సరైన ఆధారాలులేని 88,49,000 రూపాయలను పట్టుకుని స్వాధీన పరుచుకున్నామని కరీంనగర్ టౌన్ ఏసీపీ గోపతి నరేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. కరీంనగర్ వన్ టౌన్ పరిధిలోని రాజీవ్ చౌక్ వద్ద నిర్వహించిన తనిఖీల్లో కరీంనగర్ అశోక్ నగర్ కు చెందిన ఉప్పుల రాఘవ చారి, హౌసింగ్ బోర్డు కాలనీ కి చెందిన సూరోజు రమేష్ ల నుండి 71,00,000 రూపాయలు పట్టుబడ్డాయి. కరీంనగర్ టూ టౌన్ పరిధిలోని ఐబీ చౌరస్తా వద్ద నిర్వహించిన వాహన తనిఖీల్లో కరీంనగర్ అశోక్ నగర్ కు చెందిన అంకిత్ తివారి వద్ద నుండి 2,60,000 రూపాయలు పట్టుబడగా, గీతాభవన్ చౌరస్తా వద్ద నిర్వహించిన వాహన తనిఖీల్లో కరీంనగర్ సుభాష్ నగర్ కు చెందిన దామెర అరుణ్ కుమార్ నుండి 14,89,000 రూపాయలు పట్టుబడగా మొత్తం డబ్బును స్వాధీన పరుచుకుని తదుపరి ప్రక్రియకు సంబంధిత అధికారుల వద్దకు తరలించామని టౌన్ ఏసీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ జె.సరిలాల్, కరీంనగర్ టూ టౌన్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ లతో పాటు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నికల విధులను పకడ్బందీగా నిర్వహించాలి

**సూర్య జగిత్యాల**



ఎన్నికల అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి ఎన్నికల విధులను పకడ్బందీగా నిర్వహించాలని నిజామాబాద్ పార్లమెంటు నియోజక వర్గం వ్యయ పరిశీలకులు డి.ఎం. నింజే అన్నారు. శనివారం జగిత్యాల ఐడివోసి లోని కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా ఎన్నికల అధికారిణి, జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషాతో కలిసి వివిధ ఎన్నికల విభాగం అధికారులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికలకు సంబంధించిన అధికారు లు క్షేత్ర స్థాయిలో పర్యటించాలని, మాడల్ కోడ్ అమలు పరచాలని అన్నారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు విధులు నిర్వహించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా మాట్లాడుతూ, జిల్లాలో ఎన్నికలకు సంబంధించిన అన్ని టీమ్ లను ఏర్పాటు చేశామని, అధికారులు సిబ్బంది ఎన్నికల విధులు నిర్వహిస్తున్నారు అని వివరించారు. అనంతరం జిల్లా మానిటరింగ్ సెల్, కంట్రోల్ రూం, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ లను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల, కోరుట్ల ఆర్డీఓ లు మధుసూదన్, ఆనంద్ కుమార్, జిల్లా ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి సత్యనారాయణ, డిప్యూటీ సీఈఓ రఘువరన్, ఇన్ కమ్ టాక్స్ అధికారులు, ఏఈఓ లు, తహశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంఘాల బలోపేతానికి పటిష్ట చర్యలు

## -అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్



**సూర్య రాజన్న సిరిసిల్ల.**

జిల్లాలో సహకార సంఘాల బలోపేతానికి పటిష్ట చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ అన్నారు.శనివారం జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో జిల్లా సహకార అభివృద్ధి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం దేశంలో ఉన్న 34 రాష్ట్ర సహకార సంఘాల ద్వారా దాదాపు 5 లక్షల కోట్ల రుణాల పంపిణీ జరుగుతుందని, సహకార సంఘాల ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని అన్నారు.సహకార సంఘాల బలోపేతానికి ప్రణాళికబద్ధంగా చర్యలు తీసుకోవాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం జిల్లా సహకార అభివృద్ధి కమిటీని ఏర్పాటు చేసిందని అన్నారు.మన రాజన్న సిరిసిల్ల జిల్లాలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా సహకార అధికారి కన్వీనర్ గా 11 మంది సభ్యులతో జిల్లా సహకార అభివృద్ధి కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలో 24 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, 106 మత్స్యకార సహకార సంఘాలు, 31 డైయిరీ సంఘాలు, ప్యాక్స్ ఆద్వర్యం లో 10 రిటైల్ పెట్రోల్ పంపులు ఉన్నాయని అన్నారు.ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం రూపొందించిన కిసాన్ సమృద్ధి కేంద్రాలు, కామన్ సర్వీస్ కేంద్రాలను మన జిల్లాలో కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామని, ధాన్యం నిల్వల కేంద్రం నిర్మాణ ప్రణాళిక దిశగా గంభీరావుపేట్ లో రైస్ మిల్ కం గోడౌన్ నిర్మించామని, జాతీయస్థాయిలో ఉన్న సీడ్స్ సోసైటీ లో సహకార సంఘంలో ఉన్న రైతులు రిజిస్టర్ చేయించుకున్నారని అన్నారు.జిల్లాలో ఉన్న 106 మత్స్య సహకార సంఘాలకు ఎన్నికల నిర్వహించి జిల్లా ఫెడరేషన్ ఏర్పాటు చేశామని , మత్స్య సహకార సంఘాల అభివృద్ధి కోసం అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని, అదేవిధంగా డైయిరీ సంఘాల బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించి నివేదికలు అందించాలని అన్నారు.జిల్లాలో ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంస్థలకు జిల్లా సహకార సెంట్రల్ బ్యాంక్ లకు అవసరమైన లింకేజ్ ఏర్పాటు చేయాలని, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల, మత్స్య సహకార సంఘాలు, డైయిరీ సంఘాలకు ప్రభుత్వం అందిస్తున్న వివిధ పథకాలను కట్టుదిట్టంగా అమలు చేసి వాటి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందించాలని అన్నారు.జిల్లాలోని అన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో అవసరమైన వసతులు కల్పించాలని, సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ సహకార సంఘాల బలుపేతానికి కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి భుద్ద నాయుడు, జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ , జిల్లా పశు సంవర్థక శాఖ అధికారి డా. కొమురయ్య, జడ్పీ డిప్యూటీ సీఈవో గీతా, డి.డి.ఎం. నాబార్డ్ జయ ప్రకాష్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మన చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదానం

**సూర్య వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణానికి చెందిన "మన చారి టబుల్ ట్రస్ట్" సభ్యులు మోటూరి మధు తనయుడు మోటూరి ఆశ్రిత్ జన్మదిన వేడుకలను పురస్కరించు కొని మన చారిటబుల్ ట్రస్ట్ అధ్వ ర్యంలో శనివారం వేములవాడ రాజన్నాలయ ఆవరణలోని శంకరుని విగ్ర హం వద్ద యాచకులకు,యాత్రికులకు 170 మందికి అన్నదాన సేవా కార్యక్రమాలతో పాటుగా మిఠాయిలు పంచి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అన్నార్థులు ఆశ్రిత్ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆశీస్సులందించారు.అనంతరం ఆశ్రిత్ తండ్రి,ట్రస్ట్ సభ్యులు మోటూరి మధు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ తమ ముఖ్య వేడుకలైన జన్మదిన వేడుకలు, పెళ్లిరోజు వేడుకలు తదితర వేడుకలకు హంగూ ఆర్భాటాలకు పోకుండా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మన చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ప్రజలందరి సహకారంతో ముందుకు వెళ్తాం

### -మంథని మున్సిపల్ చైర్పర్సన్ పెంద్రు రమ సురేష్ రెడ్డి

**సూర్య మంథని**



మంథని మున్సిపల్ పరిధి లోని బోయిన్ పేట, దుబ్బ గూడెం, గొల్లగూడెం ఏరియా లలో వార్డు సందర్శనలో భాగంగా మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రు రమ సురేష్ రెడ్డి,స్థానిక కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్యం, రోడ్లు మరియు డ్రైనేజీ లకు సంబంధించిన సమస్యలను వార్డు ప్రజలు ఆమె దృష్టికి, స్థానిక నాయకుల దృష్టికి తీసుకురాగా మంథని మున్సిపల్ ప్రజలు మరియు మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని స్థానికంగా ఉన్న సమస్యలను తెలుసుకునేందుకే తామంతా ప్రజల వద్దకు వస్తున్నామని, పార్లమెంట్ ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం మున్సిపల్ పరిధిలోని వార్డులన్నిటిలో ఉన్న సమస్యలను గౌరవ మంత్రి శ్రీధర్ బాబు ద్వారా పూర్తిస్థాయిలో పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ నక్క నాగేంద్ర, కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముస్కుల సురేందర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పోలు శివ, మోహన్, రాజు లతోపాటు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న ప్రధాన ఉపాధ్యాయురాలు

**సూర్య, రాయికల్**



గ్రామంలో విద్యార్థుల్లో నైపుణ్యత పెంపొందించడం తల్లిదండ్రుల్లో అవగాహన కల్పించడం దీంతో పాఠశాల అభివృద్ధికి పాలుపంచు కునేలా కృషి చేయడం ప్రధానోపా ధ్యాయురాలు భాగ్యలక్ష్మి నరేందర్ కృషి అభినందనీయమని గ్రామస్తులు అధికారులు అభినందనలు తెలియ జేశారు. రాయికల్ మండలంలోని అల్లీపూర్ గడీ కోట ప్రాథమిక పాఠశాలలో ప్రతి శనివారం నిర్వహించే వినూత్న కార్యక్రమాల నిర్వహణలో భాగంగా శనివారం విద్యార్థులకు పని అనుభవం,శ్రమ విలువ,మానసిక,శారీరక అంశాలు మరియు నైతిక విలువల పెంపునకై అవగాహన పెంచే విధంగా గ్రామంలో వివిధ రంగాలలో సేవలు అందించిన వ్యక్తులను ఘనంగా సన్మానించారు.కరోనా సమయం నుండి గ్రామంలో అనేక విధాలుగా సేవలు చేస్తూ గ్రామ అభివృద్ధికి తోడ్పడుతున్న గ్రామపంచాయతీ సిబ్బంది,సెక్రటరీ,పిహెచ్సి డాక్టర్, ఏఎన్ఎం,ఆశా వర్కర్స్, అంగన్వాడి టీచర్లు, ఆయాలు,కారో బార్,పాఠశాల మధ్యాహ్న భోజన కార్మికులు మొదలైన వారికి జ్యూట్ బ్యాగులు అందించి,శాలువాలతో సన్మానించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భాగ్యలక్ష్మి నరేందర్ మాట్లాడుతూ విద్యార్థులలో శ్రమ విలువ తెలియజెప్పడం,కార్మికులందరినీ గౌరవించే మానసిక దృక్పథం పెంపొందించడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పీహెచ్సీ డాక్టర్ మౌనిక, ఏఎన్ఎంలు,ఆశా వర్కర్లు,గ్రామ సెక్రెటరీ శేఖర్,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా ఎడ్ల పరుగు పందాలు

**సూర్య జూలపల్లి**



పెద్దాపూర్ శ్రీ యోగానంద లక్ష్మి నృసింహస్వామి బ్రహ్మో త్సవాల్లో భాగంగా రైతులకు శనివారం నిర్వహించిన ఎడ్ల పరుగు పందాలు ఉత్సాహంగా జరిగాయి.గత మూడు సంవ త్సరాలుగా ఎడ్ల పరుగు పందా లను బిఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సంకెళ్ల లక్ష్మీ నర్సయ్య నిర్వహిస్తున్నారు.1.5 కిలోమీటర్ల పరుగు పందెం పోటీల్లో ప్రథమ బహుమతి దాడి రవి,ద్వితీయ బహుమతి తమ్మిడి ప్రవీణ్, తృతీయ బహుమతి తమ్మిడి ప్రమోద్ గెలుపొందారు. ప్రథమ బహుమతి 10 తులాల వెండి జూలపల్లి పిఎసిఎస్ చైర్మన్ కొంజేర్ల వెంకటయ్య,ద్వితీయ బహుమతి ఐదు తులాల వెండి మూడపల్లి స్వామి,తృతీయ బహుమతి మూడు తులాల వెండి అరుకోల శంకర్ తమ సొంత పైకంతో కొనుగోలు చేసి విజేతలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఉపసర్పంచ్ బొజ్జ శ్రీనివాస్, సింగిల్ విండో డైరెక్టర్ ఉయ్యాల వెంకటేష్,మాజీ వార్డు సభ్యులు తీగల అశోక్, నాయకులు సీపెల్లి అంజయ్య, జెల్ల కనకయ్య, గ్రామ రైతులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని వృద్ధుని ఆత్మహత్య

**సూర్య, రాయికల్**

రాయికల్ పట్టణానికి చెందిన ఎల్లెందుల నారాయణ (56) అనునతడు గత కొద్ది కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ జీవితంపై విరక్తి చెంది ఉరేసుకుని ఆత్మ హత్య కు పాల్పడినట్లు రాయి కలసి అజయ్ గౌడ్ తెలిపారు.ఆయన వివరాల ప్రకారం మృతుడు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఉన్నాడని, ఇదే నేపథ్యంలో జీవితం ప్రజలకు చెందిన తన పాత ఇంట్లో గల సీలింగ్ ఫ్యాన్ కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడని,మృతుని యొక్క కుమారుడు సాయి తేజ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చ్టేసి,దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ఫిట్స్‌తో బాలుడు మృతి

**సూర్య మేడిపల్లి**



మండలంలోని వల్లంపల్లి గ్రామానికి చెందిన తుమ్మనపల్లి సాత్విక్(11)అనే బాలుడు శనివారం రోజు తీవ్ర తల నొప్పితో ఫిట్స్ రావటంతో మరణించినట్లు స్థానికులు తెలిపారు.వివరాలలోనికి వెళితే తుమ్మణపల్లి వెంకటరమణ ,లక్ష్మిల కుమారుడు సాత్విక్ గ్రామంలోని ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలో 5వతరగతి పరీక్షలు రాస్తున్న క్రమంలో తీవ్ర తలనొప్పితో అస్వ స్థతకు గురియై ఫిట్స్ రావటంతో పాఠశాల ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు సమాచారం అందించారు.వెంటనే తల్లిదండ్రులు చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మరణించినట్లు తెలిసింది.సాత్విక్ మరణం స్థానికంగా విషాదాన్ని మిగిలించింది.

## ప్రాణంతీసిన లోన్ యాప్

**సూర్య గోదావరిఖని**



పట్టణంలోని విద్యారణ్యపురికి చెందిన గాలిపెల్లి జయవర్ధన్ (24) అనే యువకుడు లోన్ ఆప్ వేధింపులు భరించలేక ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం. వివరాల్లోకి వెళితే జయవర్ధన్ ఐటిఐ వరకు చదువుకొని ప్రస్తుతం ఇంటి వద్దనే ఉంటున్నాడు. అయితే గత ఎడాది జయవర్ధన్ తన మిత్రుడు అభిలాష్ కు మధ్యవర్తిగా ఉండి రాము అనే అతని వద్ద ఒక లక్ష రూపాయలు అప్పుగా ఇప్పించాడు. అనంతరం అభిలాష్ రూ.80 వేలు తిరిగి చెల్లించినప్పటికీ, మిగతా డబ్బులు చెల్లిం చేందుకు రెండు నెలల జయవర్ధన్ నావి లోన్ ఆప్ ద్వారా రూ.31,000 తీసుకున్నాడు. ఆ తదుపరి జయవర్ధన్ తాను తీసుకున్న డబ్బుల విషయం తన తండ్రి తిరుపతికి తెలిపాడు. ఇంతలో శుక్రవారం రాత్రి ఇంట్లో ఎవరు లేని సమయంలో వంట రూమ్ లో గల రేకుల షెడ్డు కు నైలాన్ చీరతో జయవర్ధన్ ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇంటికి వచ్చిన మృతుడి తల్లి వంట రూమ్ లో పై కప్పుకు వేలాడుతున్న జయవర్ధన్ ను కిందికి దించే స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రికి వెళ్లిన కొద్దిసేపటికే సంబంధిత వైద్యులు జయవర్ధన్ మృతి చెందినట్లు చెప్పారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు స్థానిక వన్ టౌన్ ఎస్ఐ టీ.శ్రీనివాస్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ధాన్యం తూకంలో మిల్లర్ల మోసం

### -ఆందోళన వ్యక్తం చేస్తున్న రైతులు

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలం లోని రైస్ మిల్లులో వే బ్రిడ్జిలో ధాన్యం తూకం లో అవకతవకలు జరుగడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ధర్మారం గ్రామానికి చెందిన ఎదురుగట్ల మహేశ్ గౌడ్ అనే రైతు ధాన్యాన్ని ఓ రైస్ మిల్లులో విక్రయించేందుకు శుక్రవారం తీసుకెళ్లాడు. నాలుగు ట్రాక్టర్లతో తీసుకెళ్లగా మొత్తం 65 క్వింటాల్లు రావాల్సి ఉండగా 49 క్వింటాళ్ల ధాన్యం వే బ్రిడ్జి చూపించింది.రెండు ట్రాక్టర్లలో తూకం తక్కువ రావడంతో నిర్వాహకులను బాధిత రైతు ప్రశ్నించగా దురు సుగా ప్రవర్తించారని వాపోయాడు. శనివారం కొంతమంది రైతులతో కలిసి మిల్లు నిర్వాహకులను ప్రశ్నించగా మర్తనపేట గ్రామ పంచాయతీ సీసీ ఫుటేజీ పరిశీలించి తప్పు జరిగిందని ఒప్పుకొని రైతుకు జరిగిన నష్టాన్ని భర్తీ చేశారు. అయితే ఇదొక్కటే బయటకు రాగా, ఇలా ఎంతమంది రైతులను మోసం చేస్తున్నారో నని రైతులు వాపోతున్నారు.దీనిపై సంబంధిత ఉన్నతాధి కారులు స్పందించి రైస్ మిల్లులపై తగిన చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన కౌన్సిలర్ సునంద

**సూర్య వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ మున్సిపల్ పరిధిలోని 26 వ వార్డు కౌన్సిలర్ ముప్పిడి సునంద- శ్రీని వాస్ శనివారం తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# అభివృద్ధిని కాంగ్రెస్ అడ్డుకుంటే ఉద్యమం

**- ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

**సూర్య, హుజురాబాద్:**

హుజురాబాద్ నియోజకవర్గంలో గత ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి పనులను కాంగ్రెస్ ప్రభుత్వం, నాయకులు అడ్డుకుంటున్నారని, అలా చేస్తే ఉద్యమం చేసేనా వాటిని పూర్తి చేయిస్తామని హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన హుజురాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో కరీంనగర్ పార్లమెంట్ టిఆర్ఎస్ అభ్యర్థి వినోద్ కుమార్ తో కలిసి ప్రచార%శీ% నిర్వహించారు. ఈ సందర్భంగా ఆగిపోయిన స్టేడియం పనులను ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ 10 కోట్ల రూపాయల వ్యయంతో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హుజురాబాద్ లో స్టేడియం నిర్మించడానికి నిధులు కేటాయిస్తే, పనులు ప్రారంభమైన కొన్ని రోజుల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం పనులను అడ్డుకుంటుందని అన్నారు. కాంట్రాక్టర్ ను బెదిరించడం ద్వారా పనులు ఆపించడం సరైన పద్ధతి కాదని అన్నారు. ప్రజా అవసరాల కోసం చేసే పనులు ప్రభుత్వం ఏది ఉన్నప్పటికీ పూర్తి చేయాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందని అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం పేరు పాత వారికి వస్తుందన్న



ఆలోచనతో పనులు ఆపించడం సరైనది కాదని, ఉద్యమం చేసేనా అభివృద్ధి పనులు పూర్తి చేసేలా కృషి చేస్తానని అన్నారు.

**బండి సంజయ్ అభివృద్ధి చేసినట్టు నిరూపిస్తే ముక్కు నేలకు రాస్తా....**

హుజురాబాద్ నియోజకవర్గంలో ఎంపీ బండి సంజయ్ తన ఐదేళ్ల పదవీకాలంలో అభివృద్ధి కోసం పర్యటనలు చేసిన, అభివృద్ధి కోసం ప్రత్యేకమైన నిధులు తెచ్చినట్లు నిరూపిస్తే ముక్కు నేలకు రాస్తానని హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. ఐదేళ్ల తన పదవి కాలంలో ప్రత్యేకంగా కేంద్రం నుండి హుజురాబాద్ నియోజకవర్గంకు నిధులు తెచ్చారో అని ఆయన డిమాండ్ చేశారు. రాజకీయ పర్యటనలు తప్ప అభివృద్ధి పర్యటనలు ఆయనకు చేతకాని, మతం పేరుతో రెచ్చగొట్టడం తప్ప అభివృద్ధి పేరుతో ఆదుకోవడం ఆయనకు తెలియదని అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో ప్రజలు పార్టీలకతీతంగా అభివృద్ధి కోసం పార్లమెంట్ లో కొట్లాడే వినోద్ కుమార్ ను గెలిపించాలని అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గం నుండి వినోద్ కుమార్ కు ప్రజల మద్దతుతో 50 వేల మెజార్టీ తీసుకొని వస్తానని ఆయన అన్నారు. ప్రజలు మన కోసం కొట్లాడే వినోద్ కుమార్ కు మద్దతు ఇవ్వాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, టూరిజం డెవలప్ మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, గందె శ్రీనివాస్, పలువురు కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బతుకమ్మ చీరల బకాయిలను పూర్తిస్థాయిలో విడుదల చేయాలి

**- బిఆర్ఎస్ సిరిసిల్ల పట్టణ శాఖ డిమాండ్**

**సూర్య, రాజన్న సిరిసిల్ల.**

సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలోని నేతన్నలకు రావలసిన బతుకమ్మ చీరల బకాయిలను పూర్తిస్థాయిలో విడుదల చేయాలని బిఆర్ఎస్ సిరిసిల్ల పట్టణ శాఖ డిమాండ్ చేసింది. టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి ఆధ్వర్యంలో శనివారం టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం 300 కోట్ల బతుకమ్మ చీరలు బకాయిల్లో కేవలం 50 కోట్ల రూపాయలు మాత్రమే విడుదల చేయడం సబబు కాదని అన్నారు. పూర్తిస్థాయిలో బకాయిలను వెంటనే విడుదల చేయాలని, కార్మికులకు రావలసిన యారన్ సబ్సిడీ విడుదల చేయాలని,త్రిఫ్ట్ పథకంలో భాగంగా కార్మికులు జమ చేసిన నగదును ప్రీ మెచ్యూరిటీ పద్ధతిలో కార్మికులకు ఈ కష్ట సమయంలో అందించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు ఉపాధి కల్పించేలా ప్రభుత్వం కొత్త ఆర్డర్లను ఇప్పించి,వస్త్ర



పరిశ్రమలో ఏర్పడిన సంక్షోభ నివారణ చర్యలు చేపట్టాలని, తక్షణమే కార్మికులకు ఉపాధి మార్గాలు చూపాలని అన్నారు. ప్రభుత్వంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, అప్పటి చేనేత జౌళి శాఖ మంత్రి కల్వకుంట తారక రామారావులు చేనేత, పవర్ లూం కార్మికుల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పథకాలను కొనసాగించాలిని లేదా కార్మికులకు నిరంతర ఉపాధి కల్పించేలా కొత్త పథకాలు రూపొందించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి, తెలంగాణ పవర్ లూమ్స్ మరియు టెక్స్టైల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గూడూరి ప్రవీణ్, కౌన్సిలర్ లింగంపల్లి సత్యనారాయణ, అన్నారం శ్రీనివాస్, గెంట్యాల శ్రీనివాస్, కెడిసిసిసి బ్యాంక్ డైరెక్టర్ విరబత్తిని కమలాకర్, ఫాక్స్ చైర్మన్ జెల్ల కిషన్, బిఆర్ఎస్ పార్టీ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షులు వెంగళ శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బొల్లి రామ్మోహన్, దార్ల సందీప్, ఎండి సత్తార్, అడ్డగట్ల మురళి, పొరండ్ల రమేష్, సామల శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

# ప్రచారంలో పదనిసలు

**- హుజురాబాద్‌లో వినోద్ కుమార్ ప్రచారం**

హుజురాబాద్ పట్టణంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో శనివారం కరీంనగర్ పార్లమెంట్ టిఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ వాకర్స్ తో ప్రచారం నిర్వహించారు. అనంతరం బైక్ ర్యాలీ నిర్వహించి, బస్టాండ్ వద్ద హోటల్లో కార్యకర్తలతో కలిసి బ్రేక్ ఫాస్ట్ చేశారు. కేంద్రంలో అధికారం ఎవరు ఉన్నా మన హక్కులు సాధించుకోవడానికి గెలిపించాలని ప్రజలను ఆయన కోరారు.

**సూర్య, హుజురాబాద్**









# ఆస్తి పన్ను రాయితీపై విస్తృత ప్రచారం చేయండి

**-మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శ్రీకాంత్**

**సూర్య-గోదావరిఖని:**

ఆస్తి పన్ను పై 5 శాతం రాయితీ పై మునిసిపల్ సిబ్బంది విస్తృత ప్రచారం కల్పించాలని రామగుండం నగర పాలక సంస్థ సిహెచ్.శ్రీకాంత్ కోరారు. ఈ మేరకు శనివారం ఇక్కడి మునిసిపల్ కార్యాలయంలో పన్నులు వసూలు చేసే సిబ్బందితో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఏప్రిల్ 30తో రాయికి సంబంధించిన గడువు ముగిసిపోను న్నందున అన్ని విభాగాల సిబ్బంది ప్రచారంలో భాగస్వాములు కావాలని సూచించారు. స్వంత ఇల్లు ఉన్న సిబ్బంది తప్పనిసరిగా ఇంకుడుగుంత నిర్మించుకోవాలని అన్నారు. సమస్యలపై ఫిర్యాదు చేయడానికి కార్యాల యానికి వచ్చే సందర్శకులతో వినయంగా మాట్లాడి వారి ఇబ్బందులు తీర్చడానికి చొరవ చూపాలని ఆదేశించారు. నగర పాలక సంస్థ గౌరవ ప్రతిష్టలు పెరిగేలా సిబ్బంది నడుచుకోవాలని, సమయ పాలన పాటిస్తూ కార్యాలయ పనివేళల్లో అందుబాటులో ఉండాలని చెప్పారు. ఎన్నికల విధులు నిర్వహించడానికి ఏ సమయంలో నైనా సిద్ధంగా ఉండాలని, కార్యాలయ ఆవరణ అంతా పరిశుభ్ర%శీ%గా ఉంచడానికి సహకరించాలని కోరారు. ఇంకా ఈ సమావేశంలో నగర పాలక సంస్థ ఎస్ఇ చిన్నారావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుచరణ్, ఎసిపి శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులుగా ముత్యం శంకర్ గౌడ్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



తెలంగాణ రాష్ట్ర సర్వాయి పాపన్న గీతా కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు కోడూరి పరుశరాములు గౌడ్ ఆధ్వర్యంలో కరీంనగర్ లోని స్థానిక గణేష్ నగర్ లో గల సర్వాయి పాపన్న గీతా కార్మిక సంఘం రాష్ట్ర కార్యాలయంలో జరిగినది. ఇట్టి సమావేశానికి అతిధులుగా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గణగాని సత్యనారాయణ గౌడ్ ( కలర్ సత్తన్న ), సభ్యులు సంపునూరి మల్లేశం గౌడ్ హాజరైనారు. ఇందులో నూతన కమిటీని ఎన్నుకోనైనది నూతన జిల్లా అధ్యక్షులుగా ముత్యం శంకర్ గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని కోడూరి పరుశరామ్ గౌడ్ తెలిపారు.జిల్లా అధ్యక్షునిగా కరీంనగర్ రూరల్ మండలానికి చెందిన ముత్యం శంకర్ గౌడ్,గౌరవ అధ్యక్షులుగా పంజాల రామ్ శంకర్ గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శిగా వీణవంక మండలానికి చెందిన దోమ్మాటి రాజమల్లు గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులుగా జమ్మికుంటకు చెందిన పల్లెల కొమురయ్య గౌడ్, చిగురుమామిడి మండలం చెందిన బుర్ర పరశురామ్ గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోనైనదని జిల్లాలోని 16 మండలాల గౌడ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ముత్యం శంకర్ గౌడ్ మాట్లాడుతూ గ్రామ గ్రామీణ గీత కార్మికులను సంఘటిత పరిచి గీత కార్మికుల సమస్యలను పరిష్కరించుకొనుటకు ఉద్యమాలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి గీత కార్మికులకు రావలసిన హక్కులను సాధించుకుంటామని వారు పేర్కొన్నారు.

# కిట్స్‌లో ముగిసిన వర్క్‌షాప్

**సూర్య, హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలం సింగాపూర్ గ్రామంలోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం మెకానికల్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో గ్రీన్ ఎనర్జీ టెక్నాలజీస్ హైదరాబాద్ వారి సౌజన్యంతో నిర్వహిస్తున్న రెండు రోజుల డిజైనింగ్ ఒఫ్ సోలార్ సిస్టం వర్క్‌షాప్ ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ సభలో ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ శంకర్ మాట్లాడుతూ సాంప్ర దాయ ఇంధన వనరులు రోజురోజుకు క్షీణి స్తున్న దృష్ట్యా సౌర విద్యుత్తు వినియోగం పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్నాయని వాటి గురించి తెలుసుకోవాలని, విద్యార్థులు సౌర విద్యుత్ తో పని చేసే పరికరాలను తయారు చేసేందుకు ప్రాజెక్టు వర్క్ చేయాలని అన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఈశ్వరయ్య మాట్లాడుతూ సాంప్రదాయ వనరులు అయినా డీజిల్, పెట్రోల్ తో వాతావరణ కాలుష్యం ఎంతో ఉంటుందని, డీజిల్, పెట్రోల్ వాడకము తగ్గించేందుకు సౌర, వాయువు విద్యుత్ శక్తి లను ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో మెకానికల్ ఇంజనీరింగ్ డీన్ డాక్టర్ సతీష్ కుమార్, ఎలక్ట్రికల్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, డీన్ డాక్టర్ యోగేష్ పుండలీక్, హైదరాబాద్ గ్రీన్ ఎనర్జీ టెక్నాలజీస్ మేనేజర్ బి. పురుషోత్తమ చారీ, సమన్వయకర్తలు, అధ్యాపకులు ఆర్. వేణుమాధవ్, రాకేష్, కళాశాల అకాడమిక్ కో ఆర్డినేటర్ డాక్టర్ జి. మల్లయ్య, అధ్యాపకులు డా. ఎస్ రాజేంద్ర ప్రసాద్, ఏ. జాన్సన్, సిబ్బంది, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పాలిసెట్ దరఖాస్తులకు ఆహ్వానం..

**సూర్య వేములవాడ టౌన్**

పాలిసెట్ దరఖాస్తుకు చివరి తేది ఏప్రిల్ 22 అని తెలంగాణా రాష్ట్రంలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాలిటెక్నిక్ కళాశాలలో ఇంజనీరింగ్ మరియు నాన్ ఇంజనీరింగ్ కోర్సులలో ప్రవేశాలకు 2024-25 విద్యాసంవత్సరంలో ప్రవేశాలకు ప్రవేశ పరీక్ష పాలిసెట్ (POLY-TECHNIC COMMON ENTRANCE TEST - POLYCET -2024) ప్రకటనను %బాదీజు% చేర్మేన్ విడుదల చేసారు. పాలిసెట్-2024 అన్ లైన్ రిజిస్ట్రేషన్ చివరి తేది:22-04-2024 పాలిసెట్ ప్రవేశ పరీక్ష తేది:24-05-2024, శు క్రవారం రోజున, పరీక్ష ఫీజు: SC & ST విద్యార్థులకు ,రూ. 250/-, BC & OC లకు రూ .500/- అని అర్హత: పదవ తరగతి రెగ్యులర్ మరియు కంపార్ట్మెంటల్ గా ఉత్తీర్ణులైనవారు మరియు ఏప్రిల్ 2024 లో జరిగిన SSC పరీక్షలకు హాజరైన అభ్యర్థులు అర్హులని పాఠ్య ప్రణాళిక: గణితం, భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రము మరియు జీవ శాస్త్రములలో SSC స్థాయిలో మల్టిపుల్ ఆప్షన్ ప్రశ్నలతో ప్రవేశ పరీక్ష ఉంటుందని గణితంలో 60 మార్కులకు 60 ప్రశ్నలు, భౌతిక శాస్త్రంలో 30 మార్కులకు 30 ప్రశ్నలు, రసాయన శాస్త్రంలో 30 మార్కులకు 30 ప్రశ్నలు మరియు జీవ శాస్త్రంలో 30 మార్కులకు 30 ప్రశ్నలు ఉంటాయి. మొత్తము ప్రశ్నలు 150 మొత్తము మార్కులు 150. ఒక ప్రవేశ పరీక్ష రెండు ర్యాంకులు POLYCET-2024 ప్రవేశ పరీక్ష రాసిన విద్యార్థులకు ఒకటి M.P.C ర్యాంక్ మరొకటి M.Bi.P.C ర్యాంకులు ఇవ్వబడతాయి. వ్యవసాయ, వెటర్నరి, హార్టికల్చర్, అనిమల్ హస్బెండ్రి మరియు ఫిషరిష్ డిప్లమా కోర్సులలో ప్రవేశాలు కూడా POLYCET-2024 ర్యాంక్ ఆధారంగానే జరుగుతాయి. ఈ కోర్సులు చేయదలచుకున్న విద్యార్థులు తప్పనిసరిగా జీవ శాస్త్రమునకు సంబంధించి ప్రశ్నలకు సమాధా నాలు ఇవ్వవలసి ఉంటుంది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో జగిత్యాల దగ్గరలోని పొలస మరియు జమ్మికుంట వ్యవసాయ వ్యవసాయ పాలిటెక్నిక్ లో ప్రవేశాలు పాలిసెట్ %వీ.దీ×ూజ% ర్యాంకులను అనుసరించి జరుగుతాయి.






**సత్వర ఉద్యోగావకాశాలకు, ఉన్నత విద్యకు, స్వయం ఉపాధికి పాలిటెక్నిక్:**

**-డాక్టర్.బి.రాజగోపాల్, ప్రిన్సిపల్.**

వేములవాడ మండలం అగ్రహారంలోని శ్రీ రాజరా జేశ్వర స్వామి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల 1979 లో ప్రారంభమైనది. ఉమ్మడి కరీంనగర్ జిల్లా లో స్థాపించ బడిన మొట్ట మొదటి పాలిటెక్నిక్ కళాశాల ఇది. అగ్రహారం పాలిటెక్నిక్ కళాశాలలో సివిల్ ఇంజనీరింగ్ డిప్లమాలో 120 సీట్లు, ఎలక్ట్రికల్ మరియు ఎలక్ట్రానిక్ విభాగ ములో 120 సీట్లు, మెకానికల్ విభాగములో 60 సీట్లు, టెక్స్ టైల్ విభాగములో 60 సీట్లు, కంప్యూటర్ మరియు కమర్షియల్ ప్రాక్టిస్ విభాగములో 60 సీట్లు మొత్తం 420 సీట్లు ఉన్నాయి. పాలిటెక్నిక్ ప్రవేశాలు పాలిసెట్ ద్వారా జరుగుతాయి. కళాశాలలోని సివిల్, ఎలక్ట్రికల్ మరియు మెకానికల్ విభాగాలు NBA గుర్తింపు కలిగి ఉన్నాయి. త్వరిత గతిన ఉపాధికి, అతి తక్కువ ఖర్చుతో తెలంగాణాలోని అత్యుత్తమ ఇంజనీ రింగ్ కళాశాలలలో నేరుగా రెండవ సంవత్సరములో ప్రవేశాలకు, స్వయం ఉపాధి చేపట్టడానికి పాలిటెక్నిక్ విద్య ఉత్తమమార్గం. ఇంటర్ మీడియట్ ద్వారా ఇంజనీరింగ్ చేసిన విద్యార్థులకంటే పాలిటెక్నిక్ ద్వారా ఇంజనీరింగ్ చేసిన విద్యార్థులలో ప్రాక్టికల్స్ పరిజ్ఞానం,భావవ్యక్తికరణ నైపుణ్యాలు ఎక్కువగా ఉండడం వల్ల వారికి ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉంటున్నాయి. రాజన్న సిరిసిల్ల లోని విద్యార్థినీ,విద్యార్థులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని కోరనైనదని డాక్టర్ బి. రాజగోపాల్ ప్రిన్సిపల్ శ్రీ రాజరాజేశ్వర స్వామి ప్రభుత్వ పాలిటెక్నిక్, అగ్రహారం, రాజన్న సిరిసిల్ల జిల్లా వారు ప్రకటన లో తెలిపారు.

## రెడ్డి సంఘం మహిళా అధ్యక్షురాలిగా సరోజన

**సూర్య, హుజురాబాద్**



రెడ్డి సంఘం జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలుగా కందుగుల గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యురాలు కంకణాల సరోజనను నియమించినట్లు రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోపు జైపాల్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సరోజన మాట్లాడుతూ రెడ్డి సంఘం లో తనకు అవకాశం ఇచ్చినందుకు కార్యవర్గానికి ధన్యవాదాలు తెలుపుతూ రెడ్డి కులస్తుల సమస్యల పరిష్కారం కోసం అందరితో కలిసి ముందుంటానని అన్నారు. కాగా ఆమె నియామకం పట్ల రెడ్డి సంఘం నాయకులు గూడూరు స్వామి రెడ్డి, జనార్దన్ రెడ్డి తదితరులు అభినందించారు.

## ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో పండ్ల పంపిణీ

**సూర్య వేములవాడ టౌన్**



ట్రస్టు సభ్యులు మారం ప్రశాంత్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం రోజున సాయంత్రం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో ఉన్నటువంటి 60 మంది ఇన్ పేషెంట్లకు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ట్రస్టు నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, గొంగళ్ళ రవికుమార్, పొలాస రాజేందర్, అక్కనపల్లి పరశురాం తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ లో చేరిన మాజీ సర్పంచ్ అడ్డిక జయపాల్ రెడ్డి

**- మంత్రి పొన్నం సమక్షంలో కాంగ్రెస్ లో చేరిక**

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ రూరల్ మండలంలోని చెక్కపల్లి తాజా మాజీ సర్పంచ్ అడ్డిక జయపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరిక నేపథ్యంలో సుమారు 200 మంది గ్రామస్థులతో భారీ బైక్ ర్యాలీతో వచ్చి శనివారం తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## పాత్రికేయులను అవమానించిన బిజెపి నియోజకవర్గ కన్వీనర్.

**- తీవ్రంగా ఖండించిన ప్రెస్ క్లబ్ సభ్యులు.**

**సూర్య,రాయికల్**

రాయికల్ పట్టణంలోని పద్మశాలి సంఘ భవనంలో శనివారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి వార్త కవరేజ్ కోసం వెళ్లిన పాత్రికేయులను బిజెపి జగిత్యాల నియోజకవర్గం కన్వీనర్ చిలకమర్రి మదన్మోహన్ అవమానించడం ను రాయికల్ ప్రెస్ క్లబ్ తీవ్రంగా ఖండించింది. రాయికల్ పట్టణంలో మండల,పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నట్లు కార్యక్రమానికి ఎంపీ ధర్మపురిఅరవింద్ హాజరవుతున్నారని,పాత్రికేయ మిత్రులను బిజెపి మండల,పట్టణ అధ్యక్షులు అన్నవేణు వేణు,కల్లేడ ధర్మపురి,మరి కొంతమంది ముఖ్య నాయకులు ఆహ్వానించారు.ఇట్టి సందర్భంగా సమావేశానికి హాజరైన పాత్రికేయులను సభ వేదికపై నుండి నియోజకవర్గ కన్వీనర్ మదన్మోహన్ అవమానించే విధంగా పార్టీ అంతర్గత సమావేశమని,ఇట్టి సమావేశానికి మిమ్మల్ని ఎవరు పిలిచారని,సభలో హేళన చేసే విధంగా మాట్లాడడం సబబు కాదన్నారు.పార్టీలో నాయకుల మధ్య అంతర్గత విభేదాలు ఉంటే సరిదిద్దుకోవాలి తప్పా,పాత్రికేయులపై అసహనాన్ని వ్యక్తం చేయడం హేయనీయమని దీనిని పూర్తిగా ఖండిస్తున్నామని ప్రెస్ క్లబ్ నాయకులు,సభ్యులు పేర్కొన్నారు.పాత్రికేయుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ప్రవర్తిస్తే,పార్టీకి, నాయకులకే నష్టం తప్ప మిగిలేది ఏమి ఉండదని ప్రెస్ క్లబ్ సభ్యులు అన్నారు.

## తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు

**సూర్య ఇబ్రహీంపట్నం**



మండల కేంద్రంలో శనివారం మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు పర్యటించారు. ఇటీవల కురిసిన వర్షాలకు కేంద్రాలలో తడిచిన వరి ధాన్యాన్ని పరిశీలించారు. అకాల వర్షాలతో రైతులకు నష్టం జరిగిందని ప్రభుత్వం తడిచిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని అలాగే బోనస్ కూడా 500 కలిపి ఇవ్వాలని అన్నారు మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రైతులను పట్టించుకోవడంలేదని ఆలస్యం చేయకుండా తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని అన్నారు ఆయన వెంట నాయకులు దశరథరెడ్డి సత్యనారాయణ తదితరులు ఉన్నారు

## బండి సంజయ్ ని విమర్శిస్తే చూస్తూ ఊరుకోం

**- బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డిబోయిన గోపి**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**




కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ ని విమర్శిస్తే చూస్తూ ఊరుకోబోమని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డిబోయిన గోపి అన్నారు. శనివారం సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ బండి సంజయ్ పై చేసిన వ్యాఖ్యలను ఖండించారు. గత ఎన్నికల్లోనే కాదు, మరోసారి కూడా కరీంనగర్ ఎంపీగా రాబోయే ఎన్నికల్లో తమ నాయకుడు బండి సంజయ్ భారీ మెజారిటీతో గెలవబోతున్నారని ఆయన జోష్యం చెప్పారు. ప్రసాదం పథకం కింద నిధులు తీసుకురాలేదని మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన విమర్శలను ప్రస్తావిస్తూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం బిజెపికి పేరు వస్తుందని ఆలోచనతో ప్రసాదం పథకం కింద నిధుల కోసం కేంద్ర ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకో లేదన్న విషయాన్ని గుర్తించాలని అన్నారు. ప్రజల ఆశీర్వాదంతో గెలిచిన తమ నాయకుడు బండి సంజయ్ ని విమర్శించడం మానుకొని కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆయన హితువు పలికారు. రైతులకు ఇస్తానన్న 500 బోనస్, మహిళలకు ఇస్తానన్న 2500 పెన్షన్ ఏమయ్యాయని ప్రశ్నించారు. కల్లాలలో ధాన్యం పోసుకున్న రైతులకు తార్పాలిన్ కవర్లు అందజేయాలని సూచించారు. అయోధ్య రాముని అక్షింతలను రేషన్ బియ్యం అంటూ కాంగ్రెస్ పార్టీ మంత్రి పొన్నం ప్రభాకర్ తూలనాడిన విషయాన్ని నియోజకవర్గ ప్రజలు గుర్తించుకున్నారని, ఎన్నికల్లో బండి సంజయ్ ని భారీ మెజారిటీతో గెలిపించడం ద్వారా ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్తారని ఆయన అన్నారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు రెడ్డబోయిన గోపి, గజబింకార్ చందు, నాగుల శ్రీనివాస్, ఏనగంటి నరేష్, కొండ నరేష్, గజబింకార్ సంతోష్ ,గాజుల సదానందం, సింగం చింటూ, సందవేణి రాజు యాదవ్, దూడం శివప్రసాద్, సిరిసిల్ల వంశీ, కాంబోజు శ్రీధర్ ,ఆసాని లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి స్కూల్ బస్సు కు అన్ని రకాల ధ్రువపత్రాలు కలిగి ఉండాలి

**-కోరుట్ల మోటర్ వెహికల్ ఇన్వెక్టర్ శ్రీనివాస్**

**సూర్య -కోరుట్ల**



కోరుట్ల యూనిట్ ఆఫీస్ పరిధిలో గల కోరుట్ల, మేడిపల్లి, కథలాపూర్, మెట్పల్లి, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ మండల , గ్రామాల వాహన యజమానులకు సకాలంలో వాహన పత్రాలు చేసుకోవాలని కోరుట్ల మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ సూచించారు. కోరుట్ల , మెట్ పల్లి ప్రాంతాలలో స్కూల్ బస్సుల తనిఖీలు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి రవాణా వాహన వాహనాలను ఫిట్నెస్, పర్మిట్, రిజిస్ట్రేషన్, పొల్యూషన్, టాక్స్ , వాహన డ్రైవర్ కు తగిన అర్హతలు గల లైసెన్సు కలిగి ఉండాలని కోరారు. ముఖ్యంగా స్కూల్ యాజమాన్యాలు స్కూల్ బస్సుల పట్ల స్కూల్ యాజమాన్యాలు జాగ్రత్తలు తీసుకోవాలని, బస్సుల యొక్క ఫిట్నెస్, ఇన్సూరెన్స్ బస్సుకు సంబంధిత ధ్రువపత్రాలు సకాలంలో కలిగి ఉండాలని లేకుంటే స్కూల్ బస్సుల పట్ల కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కోరుట్ల మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ స్కూల్ యాజమాన్యాలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ గిరీష్, రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.